RNI.NO.APTEL/2023/87681

# పబ్లిక్ రూల్

తెలుగు వార్తా దినపత్రిక



అనకాపల్లి | సంపుటి 02 | సంచిక 271 | 26 ఫిబ్రవరి 2025 | వెల -1 | పేజీలు -8

## స్టీల్ ప్లాంట్ ను కాపాడుకున్నాం... రైల్వే జోన్ తెచ్చుకున్నాం : మంత్రి లోకేశ్

శాసనమండలిలో వైసీపీ సభ్యుల వ్యాఖ్యలకు మంత్రి లోకేశ్ సమాధానం

రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రానికి బేషరతుగా మద్దతు ఇస్తున్నామన్న మంత్రి

అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు నిధులు సాధించామని వెల్లడి



2

# మండలిలో కూటమి X వైఎస్సార్సీపీ - సవాళ్లు, ప్రతిసవాళ్లతో వాడీవేడీ చర్చ

## వీసీలను ప్రభుత్వం బెదిరించి రాజీనామా చేయించారని వైఎస్సార్సీపీ సభ్యుల ఆరోపణ - వైఎస్సార్సీపీకి సవాల్ విసిరిన మంత్రి నారా లోకేశ్



అమరావతి

శాసనమండలిలో ఎన్డీఏ, వైఎస్సార్సీపీ సభ్యుల మధ్య వాడీవేడీ చర్చ నడుస్తోంది. ఎన్నికల హామీలు, ఉద్యోగాలపై, వీసీల నియామకాలపై పరస్పరం విమర్శలు గుప్పించుకున్నారు. తొలుత

2

## వల్లభనేని వంశీకి రిమాండ్ పొడిగింపు.. కస్టడీకి తీసుకున్న పోలీసులు

కిడ్నాప్ కేసులో వంశీ రిమాండ్ ను పొడిగించిన ఎస్సీ, ఎస్టీ కోర్టు

నేటి నుంచి మూడు రోజుల పాటు పోలీస్ కస్టడీకి వంశీ

వైద్య పరీక్షల కోసం వంశీని ఆసుపత్రికి తీసుకెళుతున్న పోలీసులు



2

## అసెంబ్లీలో జగన్, వైసీపీ సభ్యుల తీరు ప్రజలు అసహ్యించుకునేలా ఉంది: స్పీకర్ అయ్యన్నపాత్రుడు

గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో వైసీపీ సభ్యులు దారుణంగా ప్రవర్తించారన్న స్పీకర్

జగన్ నవ్వుతూ ఉన్నారని మండిపాటు

జగన్ కు బొత్స కూడా సర్ది చెప్పలేదని విమర్శ

అమరావతి



నిన్న అసెంబ్లీలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తున్న సమయంలో వైసీపీ సభ్యులు వ్యవహరించిన తీరు ప్రజలు అసహ్యించుకునేలా ఉందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. ఈరోజు రెండో రోజు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన తర్వాత స్పీకర్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. గవర్నర్ ప్రసంగిస్తుండగా వైసీపీ సభులు స్పీకర్ పోడియంలోకి వచ్చి, పేపర్లు చింపి విసిరారని మండిపడ్డారు. వైసీపీ సభ్యులు దారుణంగా

2

## ఏనుగుల దాడిలో చనిపోయిన మృతుల కుటుంబాలకు రూ.10లక్షల పరిహారం: డిప్యూటీ సీఎం పవన్

ఏపీలోని అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె మండల పరిధిలో ఘటన


గుండాలకోనలో ఉన్న శివాలయానికి వెళుతున్న భక్తులపై ఏనుగుల గుంపు దాడి

ఈ ఘటనలో ఐదుగురి మృతి, మరో ఇద్దరికి గాయాలు

అన్నమయ్య జిల్లా

ఏపీలోని అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె మండల పరిధిలోని గుండాలకోనలో ఉన్న శివాలయానికి మహా శివరాత్రి సందర్భంగా 14 మంది భక్తులు సోమవారం రాత్రి కాలినడకన అటవీ మార్గంలో వెళ్తున్న సమయంలో ఏనుగుల గుంపు వారిపై దాడి చేసింది. ఈ ఘటనలో ఐదుగురు భక్తులు చనిపోగా, మరో ఇద్దరు గాయపడ్డారు. ఈ ఘటనపై తాజాగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా

2



## ఏపీలో మున్సిపల్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసిన ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్

మున్సిపాలిటీల్లో పన్ను వసూళ్లకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్న ముఖ్య కార్యదర్శి

ఆస్తి పన్నుతో పాటు ఖాళీ స్థలాల పన్ను వసూళ్లు తక్కువగా ఉన్నాయని వెల్లడి

అమరావతి

అత్యధిక పన్ను వసూలు చేసిన కమిషనర్లకు నగదు పురస్కారాలు, ఇతర ప్రోత్సాహకాలు మున్సిపాలిటీల్లో పన్నుల బకాయిల వసూలుకు స్పెషల్ డ్రైవ్

2

## చాలాకాలం తర్వాత చంద్రబాబు ఇంటికి వెళ్లిన దగ్గుబాటి వెంకటేశ్వరరావు

'ప్రపంచ చరిత్ర' పుస్తకాన్ని రాసిన దగ్గుబాటి

మార్చి 6న విశాఖపట్నంలో ఆవిష్కరణ

రావాల్సిందిగా చంద్రబాబుకు ఆహ్వానం

ఉండవల్లి

తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఆయన తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు సుదీర్ఘకాలం తర్వాత కలిశారు. నిన్న ఉ

2



## అటెండెన్స్ వేయించుకోవడానికి అసెంబ్లీకి వెళ్లడం సిగ్గుచేటు: జగన్ పై పురందేశ్వరి ఫైర్

ఎమ్మెల్యే సభ్యత్వం రద్దు అవుతుందనే జగన్ అసెంబ్లీకి వెళ్లారన్న పురందేశ్వరి

నిర్దిష్ట సంఖ్య ఉంటేనే ప్రతిపక్ష హెూదా వస్తుందని వెల్లడి

వైసీపీ హయాంలో గౌరవ సభను కౌరవ సభగా మార్చారని మండిపాటు

అమరావతి

వైసీపీ అధినేత జగన్, ఆ పార్టీ ఎమ్మెల్యేలు నిన్న అసెంబ్లీకి వచ్చి వెంటనే వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. దీనిపై బీజేపీ ఏపీ అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి స్పందిస్తూ జగన్ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే సభ్యత్వం రద్దు అవుతుందనే... జగన్ నిన్న అసెంబ్లీకి వెళ్లి అటెండెన్స్ వేయించుకున్నారని ఎద్దేవా చేశారు. జగన్ అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై మాట్లాడాలని పురందేశ్వరి చెప్పారు. ప్రజా సమస్యలపై

2



# మండలిలో కూటమి X వైఎస్సార్సీపీ

మండలిలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాల తీర్మానంపై చర్చను ఎమ్మెల్సీ బీటీ నాయుడు ప్రారంభించారు. శాసనమండలిలో ఎన్నికల హామీలపై చర్చకు వైఎస్సార్సీపీ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టింది. వైఎస్సార్సీపీ వాయిదా తీర్మానాన్ని తిరస్కరిస్తున్నట్లు మండలి ఛైర్మన్ మోషేను రాజు తెలిపారు. తరువాత గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మండలిలో చర్చ జరిగింది. టీడీపీ ఎమ్మెల్సీ బీటీ నాయుడు మండలిలో చర్చ ప్రారంభించారు. గవర్నర్ ప్రసంగంలో అన్నీ అసత్యాలే చెప్పారంటూ వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఆరోపణలు చేశారు. వరుదు కల్యాణి వ్యాఖ్యలను మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా అభ్యంతరం తెలిపారు. రాష్ట్రంలో దళితులపై దాడులు చేసింది ఎవరో అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో ఓ ఎమ్మెల్సీ దళితులకు గుండు కొట్టించారని, మరొక ఎమ్మెల్సీ శవాన్ని డోర్ డెలివరీ చేశారని ఆరోపించారు. దళితుల పట్ల దారుణాలు చేసిన వారంతా కౌన్సిల్?లోనే ఉన్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వ విధానం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాళా తీసిందని స్పష్టం చేశారు. బెదిరించలేదు: ఏపీపీఎస్సీ ఛైర్మన్?ను బెదిరించారంటూ వరుదు కల్యాణి చేసిన అవాస్తవ స్టేట్?మెంట్?ను వెనక్కి తీసుకోవాలని లోకేశ్ కోరారు. సభ్యురాలి వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్సీపీ సభ్యురాలు వరుదు కల్యాణి ఎగతాళిగా మాట్లాడటం సరైంది కాదన్న లోకేశ్, గత ఐదేళ్లతో వైఎస్సార్సీపీ తీసుకురాలేని నిధులను 5 నెలల్లోనే తీసుకువచ్చామని వెల్లడించారు. రాష్ట్రంలో ఉన్న వాలంటీర్లతో రాజీనామా చేయించింది వైఎస్సార్సీపీ సర్కారే అని, ఇప్పుడు మాపై నిందలు మోపడం సరైంది కాదని నారా లోకేశ్ అన్నారు.

గత వైఎస్సార్సీపీ పాలనలో రెవెన్యూ వ్యవస్థ ధ్వంసమైందని, రీసర్వే పేరుతో రికార్డులు తారుమారు చేసి తగాదాలు సృష్టించారని ఎమ్మెల్సీ బీటీ నాయుడు ఆరోపించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం గత ఐదేళ్లలో 10 లక్షల కోట్లు అప్పులు చేసిందని, నిధులన్నీ దారి మళ్లించి వైఎస్సార్సీపీ నేతల జల్సాలకు వెచ్చించారని మండిపడ్డారు. ధ్వంసమైన వ్యవస్థలను కూటమి ప్రభుత్వం సరిచేస్తోందని, జగన్ నిర్వాకం చూసి ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారని ఎమ్మెల్సీ బీటీ నాయుడు అన్నారు.

ఆంగ్ల మాధ్యమంపై వాగ్వాదం: ఈ సమయంలో ఆంగ్ల మాధ్యమం అంశంపై కూటమి సభ్యులు, వైఎస్సార్సీపీ సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అదే విధంగా 4 లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పించామని గవర్నర్ ప్రసంగంలో ముందే ఎలా చెప్పారంటూ వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణ్ ప్రశ్నించారు. ?దీనిపై మంత్రి లోకేశ్ వివరణ ఇచ్చారు. ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారని తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులకు చాలా ఒప్పందాలు జరిగాయని, కొత్త ప్రాజెక్టుల వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి లోకేశ్ అన్నారు. పెట్టుబడులు పెట్టగానే ఉద్యోగాలు వస్తాయని చెప్పట్లేదని, పరిశ్రమలు వచ్చిన తర్వాత ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఎన్నికల ముందే ఎన్డీయేకు మద్దతు తెలిపామని, మేం పదవులు ఏమీ కోరలేదని, రాష్ట్రానికి నిధులివ్వాలని అడిగామన్నారు. తమపైనే కేంద్ర ప్రభుత్వం ఆధారపడినట్లు మేము చెప్పినట్లు వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానని జగన్ అన్నారని, ఆ విషయం ఏమైందని నిలదీశారు. టీడీపీ, జనసేన రెండూ కలిసి ఎన్డీయేకు మద్దతు తెలిపాయని, డబుల్ ఇంజిన్ సర్కారు వస్తుందని ముందుగానే చెప్పామన్నారు. కేంద్రం నుంచి పెద్దఎత్తున నిధులు తీసుకువస్తున్నామని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపామని, నిధులు తెచ్చామని గుర్తు చేశారు. రైల్వే జోన్?ను తీసుకువచ్చింది తామే అనే విషయాన్ని తెలుసుకోవాలని స్పష్టం చేశారు. కేంద్రం నుంచి అవరావతికి, పోలవరంకు నిధులు తెచ్చామని తెలిపారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానన్న పులివెందుల ఎమ్మెల్యే ఐదేళ్లు ఏం చేశారని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో కేంద్రంలో అన్ని బిల్లులకూ సపోర్టు చేశారని, ఐదేళ్లలో ఏం చేశారో, ఎం తెచ్చారో చెప్పాలని లోకేశ్ నిలదీశారు.

తాము అధికారంలోకి రాగానే రూ.13 వేల కోట్లు రాష్ట్రానికి తీసుకొచ్చామని గుర్తుచేశారు. గత ఐదేళ్లు వైఎస్సార్సీపీ ప్రభుత్వం రాష్ట్రానికి ఏం తెచ్చిందన్న లోకేశ్, అమరావతి, పోలవరానికి కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చామని లోకేశ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర సహకారం చాలా అవసరమని అన్నారు. ఇప్పుడు పెట్టుబడులు పెడితే ఉద్యోగాలు కల్పించేందుకు 2–3 ఏళ్లు పడతాయన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 6.5 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టారని, 4 లక్షల మందికి ఉపాది అవకాశాలు కల్పిస్తామని గవర్నర్ ప్రసంగంలో తెలిపారని లోకేశ్ స్పష్టం చేశారు.

వీసీల నియామకాలపై విమర్శలు: రాష్ట్రంలో ఒకేసారి 17 మంది వీసీలు రాజీనామా చేశారని, వారిని బెదిరించి మూకుమ్మడిగా రాజీనామా చేయించారంటూ వైఎస్సార్సీపీ సభ్యులు ఆరోపించారు. వీసీలను ఎవరూ బెదిరించలేదు, వాళ్ల రాజీనామాకు ప్రభుత్వానికి సంబంధం లేదని మంత్రి లోకేశ్ వివరణ ఇచ్చారు. విశ్వవిద్యాలయాలు గవర్నర్ ఆధ్వర్యంలో నడుస్తాయని అన్నారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయొద్దని మండిపడ్డారు. విపక్ష సభ్యులు గవర్నర్‌ను అవమానించేలా మాట్లాడుతున్నారన్న లోకేశ్, వీసీలను ఎవరూ బెదిరించారో నిరూపించి మాట్లాడాలని సవాల్ విసిరారు.

ఆధారాలు లేకుండా పెద్దల సభలో అసత్యాలు మాట్లాడవద్దన్న లోకేశ్, వర్సిటీల్లో 2019 నుంచి జరిగిన అవకతవకలపై విచారణ జరిపిస్తామని అన్నారు. ఆధారాలు సమర్పిస్తే విచారణ జరిపించేందుకు మేం సిద్ధంగా ఉన్నామని తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరినీ వదిలిపెట్టేది లేదన్న లోకేశ్, చర్యలు తీసుకుంటున్నాం కాబట్టే ఇప్పటికే ఒకరు జైల్లో ఉన్నారని వ్యాఖ్యానించారు. దీనికి స్పందిస్తూ, ఎలాంటి విచారణైనా చేయించుకోండని, ఎవరూ భయపడట్లేదని వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు. గవర్నర్ ప్రసంగానికి, సభలో పరిణామాలు వేరుగా ఉన్నాయని, దీనికి నిరసనగా వాకౌట్? చేస్తున్నట్లు బొత్స తెలిపారు.

## వల్లభనేని వంశీకి రిమాండ్ పొడిగింపు.. కస్టడీకి తీసుకున్న పోలీసులు

విజయవాడ

సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసిన కేసులో వైసీపీ నేత వల్లభనేని వంశీ రిమాండ్ లో ఉన్న సంగతి తెలిసిందే. ఈరోజుతో ఆయన రిమాండ్ ముగుస్తున్న నేపథ్యంలో... విజయవాడ జైలు నుంచి వంశీని వర్చువల్ గా మేజిస్ట్రేట్ ముందు పోలీసులు హాజరు పరిచారు. వంశీ రిమాండ్ ను పొడిగించాలని కోర్టును పోలీసులు కోరారు. ఈ క్రమంలో వంశీ రిమాండ్ ను కోర్టు మరో 14 రోజుల పాటు పొడిగించింది. మరోవైపు, ఇదే కేసులో వల్లభనేని వంశీని విచారణ కోసం పటమట పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. మూడు రోజుల కస్టడీకి కోర్టు అనుమతించిన సంగతి తెలిసిందే. విచారణ సమయంలో నాలుగు సార్లు వంశీని ఆయన న్యాయవాది కలిసేందుకు కోర్టు అనుమతించింది. విజయవాడ పరిధిలోనే విచారణ జరపాలని షరతు విధించింది. ప్రస్తుతం వంశీని ఆరోగ్య పరీక్షల కోసం ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు తీసుకువెళుతున్నారు. అనంతరం ఆయన విచారణ ప్రారంభమవుతుంది.

## ఏపీలో మున్సిపల్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసిన ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్

నిర్వహించాలని ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సచివాలయంలోని రెండో బ్లాక్‌లోని తన ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్‌లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో పన్నుల వసూలుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆస్తి పన్నుతో పాటు ఖాళీ స్థలాల పన్ను వసూళ్లు తక్కువగా ఉండటంతో పట్టణ స్థానిక సంస్థలకు ఆదాయంలో భారీగా లోటు ఏర్పడిందని గుర్తించారు. ఈ సమస్యను అధిగమించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మార్చి నెలాఖరులోపల 100 శాతం పన్ను వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. పన్నుల వసూలుకు సంబంధించి పలు సూచనలు చేశారు. మున్సిపల్ కమిషనర్లు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల నుంచి ఖాళీ భూముల యజమానుల వివరాలు సేకరించి బకాయిదారులకు నోటీసులు అందించాలని ఆదేశించారు. ప్రతి మున్సిపాలిటీలో పెండింగ్ పన్నుల జాబితా ప్రచురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎస్ఎంఎస్, వాట్సాప్ ద్వారా డిజిటల్ నోటీసులు పంపించి బకాయిల వివరాలు తెలియజేయాలని, ఆన్లైన్ పేమెంట్ లింక్‌తో పన్నులు చెల్లించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మున్సిపాలిటీల్లో మౌలిక వసతుల కల్పనలో పన్నుల ప్రాముఖ్యతను తెలియజేయాలని సూచించారు. అత్యధిక పన్ను వసూలు చేసిన మున్సిపల్ కమిషనర్లకు నగదు పురస్కారాలు, ఇతర ప్రోత్సాహకాలు ఇచ్చి గౌరవించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## అటెండెన్స్ వేయించుకోవడానికి అసెంబ్లీకి వెళ్లడం సిగ్గుచేటు: జగన్ పై పురందేశ్వరి ఫైర్

మాట్లాడకుండా... హాజరు కోసం అసెంబ్లీకి వెళ్లారని విమర్శించారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతలను మర్చిపోరాదని అన్నారు. కేవలం 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న పార్టీకి ప్రతిపక్ష హోదా ఎలా వస్తుందని ప్రశ్నించారు. నిర్దిష్టమైన సంఖ్య ఉంటేనే ప్రతిపక్ష హోదా వస్తుందని చెప్పారు. వైసీపీ హయాంలో గౌరవ సభను కౌరవ సభగా మార్చారని దుయ్యబట్టారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనా విధానాలకు అనుగుణంగానే కేంద్ర బడ్జెట్ ను రూపొందించారని పురందేశ్వరి చెప్పారు. అంబేద్కర్ ను కాంగ్రెస్ నేతలు అవమానించారని విమర్శించారు. యువత, మహిళలు, రైతులకు బడ్జెట్ లో ప్రాధాన్యతను ఇచ్చారని తెలిపారు. మహిళలు డ్రోన్ల ద్వారా వ్యవసాయం చేసే కార్యక్రమానికి బడ్జెట్ లో ప్రాధాన్యతను కల్పించారని చెప్పారు. రాబోయే ఐదేళ్లలో దేశంలో పేదలకు 3 కోట్ల ఇళ్లను నిర్మిస్తామని పురందేశ్వరి తెలిపారు. రాజమండ్రి ఈఎస్ఐ ఆసుపత్రి నూతన భవనాలను ప్రారంభించి... శస్త్ర చికిత్సలు జరిగేలా కృషి చేస్తామని చెప్పారు. తిరుపతి, రాజమండ్రి, విశాఖ, నెల్లూరు రైల్వే స్టేషన్ల అభివృద్ధికి కేంద్ర కృషి చేస్తోందని తెలిపారు.

## అసెంబ్లీలో జగన్, వైసీపీ సభ్యుల తీరు ప్రజలు అసహ్యించుకునేలా ఉంది: స్పీకర్ అయ్యన్నపాత్రుడు

ప్రవర్తిస్తుంటే జగన్ నవ్వుతూ చూశారని, వారిని కంట్రోల్ చేయకపోగా, వారిని మరింత ప్రోత్సహించారని దుయ్యబట్టారు. సీఎంగా పనిచేసిన వ్యక్తి తమ పార్టీ సభ్యులతో అలా చేయించడం సరికాదని చెప్పారు. జగన్ పక్కనే ఉన్న సీనియర్ నేత బొత్స సత్యనారాయణ కూడా జగన్ కు ఇది తప్పని చెప్పలేదని విమర్శించారు. అసెంబ్లీకి అతిథిగా వచ్చిన గవర్నర్ ను గౌరవించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని స్పీకర్ చెప్పారు

## స్టీల్ ప్లాంట్ ను కాపాడుకున్నాం... రైల్వే జోన్ తెచ్చుకున్నాం : మంత్రి లోకేశ

అమరావ

రాష్ట్ర ప్రయోజనాల కోసం బేషరతుగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ కేంద్రానికి మద్దతు ఇస్తున్నారని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి చేసిన వ్యాఖ్యలకు మంత్రి నారా లోకేశ్ తీవ్రం అభ్యంతరం వ్యక్తం చేశారు. మేం పదవులు అడగలేదు, రాష్ట్రాన్ని కాపాడాలని మాత్రమే కోరామని మంత్రి తెలిపారు. విశాఖ ఉక్కు పరిరక్షణకు రూ.13 వేల కోట్లు తెచ్చామని, స్టీల్ ప్లాంట్ ను కాపాడుకున్నామని గుర్తు చేశారు. అలాగే రైల్వే జోన్ తీసుకురావడంతో పాటు పోలవరం, అమరావతికి నిధులు తెచ్చామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం ఏపీకి చాలా అవసరమని, అందుకే తాము బేషరతుగా ఎన్డీఏలో చేరామన్నారు. ఐదేళ్లలో మీరు తీసుకురాలేని నిధులు తాము 9 నెలల్లో తెచ్చామని చెప్పారు. రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 6.5 లక్షల కోట్లపెట్టుబడులు పెట్టడానికి ఒప్పందాలు జరిగాయన్నారు. ఇప్పుడు పెట్టుబడులు పెడితే ఉద్యోగాలు వచ్చేసరికి రెండు, మూడు సంవత్సరాలు పడుతుందన్నారు. ఉద్యోగావకాశాలు కల్పించామని మాత్రమే తాము చెప్పామని, ఉద్యోగాలు ఇచ్చామని తాము ఎక్కడా చెప్పలేదని వివరణ ఇచ్చారు. దళితుల గొంతు నొక్కుతున్నారని వైసీపీ సభ్యులు చేసిన ఆరోపణలకు మంత్రి లోకేశ్ తీవ్రంగా స్పందిస్తూ... దళితులపై దాడులు చేసింది ఎవరో, చంపి డోర్ డెలివరీలు చేసిన వారు ఎవరో ప్రజలందరికీ తెలుసని అన్నారు.

## చాలాకాలం తర్వాత చంద్రబాబు ఇంటికి వెళ్లిన దగ్గుబాటి వెంకటేశ్వరరావు

ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి వెళ్లిన దగ్గుబాటి తాను రాసిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకావిష్కరణ కార్యక్రమానికి రావాల్సిందిగా చంద్రబాబును ఆహ్వానించారు. కుటుంబ కార్యక్రమాల్లో చంద్రబాబు, దగ్గుబాటి కలుసుకుంటున్నా చంద్రబాబు నివాసానికి దగ్గుబాటి రావడం సుదీర్ఘ కాలం తర్వాత ఇదే తొలిసారి. కాగా, దగ్గుబాటి పుస్తకావిష్కరణ కార్యక్రమానికి కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కూడా హాజరు కానున్నారు. కాగా, మార్చి 6న విశాఖపట్నంలోని గీతం యూనివర్సిటీ ఆడిటోరియంలో ఉదయం 10.30 గంటలకు ఈ పుస్తకాన్ని ఆవిష్కరించనున్నారు.

## ఏనుగుల దాడిలో చనిపోయిన మృతుల కుటుంబాలకు రూ.10లక్షల పరిహారం : డిప్యూటీ సీఎం పవన్

కలిచివేసిందన్నారు. అటవీ శాఖ అధికారులను ఈ ఘటన గురించి అడిగి వివరాలు తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 10లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ. 5లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. అలాగే క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అటవీ ప్రాంతాల్లో ఉన్న శివాలయాలకు వెళ్లే భక్తులకు తగిన భద్రత ఏర్పాట్లు చేయాలని పవన్ అధికారులను సూచించారు. ఈ ఘటనపై సీఎం చంద్రబాబు కూడా తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను పరామర్శించి ధైర్యం ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యేలను కోరారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

## మే నెలలో తల్లికి వందనం.... ఆ వెంటనే అన్నదాత పథకం

### నారా చంద్రబాబు నాయుడు

అమరావతి


ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే డిఎస్సీ నిర్వహించి, ఉపాధ్యాయ నియామకాలు పూర్తి చేస్తాం. 'తల్లికి వందనం' పథకం ద్వారా ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి రూ.15 వేల చొప్పున ఇస్తాం. సాగుకు భరోసా కల్పించేందుకు అన్నదాతకు కేంద్రం ఇచ్చే సాయంతో కలిపి మూడువిడతల్లో రూ.20 వేలు అందజేస్తాం. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ. 20 వేలు ఆర్థిక సాయం చేస్తాం. – నారా చంద్రబాబు నాయుడు

# శివరాత్రి ఉత్సవాలకు ఆలయాల ముస్తాబు....



మాడుగుల .( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)









నేడు జరగబోయే మహాశివరాత్రి ఉత్సవాలకు మాడుగుల మండలంలో పలు శివాలయాలు ముస్తాబు అవుతున్నాయి. ఈ ప్రాంతంలో ఎంతో ప్రసిద్ధి చెందిన పురాతన ఆలయాలు ఉన్నాయి. అందులో కేజేపురం దబ్బా గుంట రోడ్డు పంట పొలాల్లో కొలువుతీరిన పార్వతీ భీమలింగేశ్వర స్వామి. అడవిలో ఉబ్బలింగేశ్వర స్వామి,గుప్త లింగేశ్వర స్వామి,ఉమా భీమలింగేశ్వర స్వామి ఎం. కోడూరు కాశీ విశ్వేశ్వర స్వామి కేజే పురం,జంపిన, పిట్ట తదితర గ్రామాల్లో ఉన్న శివాలయాలను ఇప్పటికేనిర్వాహకులు ఆలయాలకు విద్యుత్ అలంకరణతో ముస్తాబు చేస్తున్నారు శివరాత్రి రోజు ప్రత్యేక భజన కార్యక్రమాలు ప్రత్యేక పూజ కార్యక్రమాలుప్రసాదాలు వితరణ వంటివాటిపై పనులు మొదలుపెట్టారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మహాశివరాత్రి ఉత్సవాలు ఈ ప్రాంతంలో అన్ని శివాలయాల్లో ప్రతి ఏటా ఎంతో ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.

# హరహర మహాదేవ

**నాగావళి నది ఒడ్డున ఉన్న ఉమారుద్రకోటేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు**

**విద్యుత్ వెలుగులు, అలంకరణలో ఉమారుద్ర కోటేశ్వరాలయం**

**శివరాత్రి వేడుకలకు ముస్తాబైన క్షేత్రాలు**

**ఉమారుద్ర కోటేశ్వరుడి సన్నిధిలో..**

శ్రీకాకుళం కల్చరల్ ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

నాగావళి నది ఒడ్డున ఉన్న ఉమారుద్రకోటేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని విద్యుద్దీపాలతో ప్రత్యేకంగా అలంకరిం చారు. శివరాత్రి నాడు లక్ష బిల్వార్చన, కుంకుమార్చన పూజలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. అలాగే మహానందీశ్వర వాహనంపై తిరువీధి నిర్వహించడానికి పల్లకిలు సిద్ధం చేశారు. ఇక్కడ 400 ఏళ్ల రావిచెట్టు ఉంది. వినాయకుడి గుడి ఈ చెట్టు వద్దే ప్రతిష్ఠించారు. స్వామి దర్శనానికి ముందు ఈ చెట్టు, వినాయకుడిని భక్తులు దర్శనం చేసుకుంటారు.

## శ్రీముఖలింగేశ్వరుడి వేడుకకు వేళాయె

జలుమూరు, ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

వంశధార నదీతీరాన వెలిసిన శ్రీముఖలింగం క్షేత్రం శివరాత్రి వేడుకకు సన్నద్ధమైంది. శివుడు ముఖాకృతి రూపంలో భక్తులకు దర్శనమిస్తున్న ఏకైక ఆలయం శ్రీముఖలింగమని చెబుతారు. ఇది శ్రీకాకుళానికి 50 కి.మీ దూరంలో జలుమూరు మండలంలో వెలిసింది. కాశీలో లింగం, గంగలో స్నానం, శ్రీశైలంలో శిఖరం, శ్రీముఖలింగంలో ముఖదర్శనం చేస్తే మోక్షం సిద్ధిస్తుందని భక్తుల నమ్మకం. ఇక్కడ లభించిన శాసనాల ఆధారంగా క్రీ.శ.720 నుంచి 1450 వరకు గంగవంశీకులు ఈ ఆలయం నిర్మాణం ప్రారంభమైంది. క్రీ.శ.14వ శతాబ్దంలో శిథిలమైన ఆలయాన్ని పర్లాకిమిడి ప్రభువు శ్రీవిష్ణువర్దన మధుకర్ల గజపతి పునరుద్ధరించినట్లు తెలుస్తోంది. ఆలయంపై అద్భుత శిల్పాలు మనకు శ్రీముఖలింగంలో ముక్కోణం ఆకారంలో మూడు ఆలయాలు ఉన్నాయి. ప్రధాన ఆలయం మధుకేశ్వరాలయం. దీనికి అభిముఖంగా భీమేశ్వర ఆలయం వున్నది. ఈ రెండింటికి కాస్తదూరంగా ఊరి ప్రారంభంలో సోమేశ్వరాలయం ఉంది.

## నేటి నుంచి మహాశివరాత్రి ఉత్సవాలు

### ఎండల మల్లికార్జునుడి సన్నిధిలో..

టెక్కలి, ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

రావివలసలోని ఎండల మల్లికార్జున స్వామి ఆలయం శివరాత్రికి ముస్తాబయింది. ఈవో జి.గురునాథరావు ఆధ్వర్యంలో ఉత్సవాలు మూడురోజుల పాటు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. 26న మహాశివరాత్రి సందర్భంగా రాత్రి 9గంటల నుంచి మహన్యాసపూర్వక రుద్రాభిషేకం, అర్ధరాత్రి 12 గంటలకు లింగోద్భవం, 27న విభూదితో భస్మాలంకరణ, 28న స్వామివారి తిరువీధి, సీతకోనేరులో చక్రతీర్థ స్నానం ఉంటాయి. 26న సత్యహరిశ్చంద్ర, రామాంజనేయ యుద్ధం నాటక ప్రదర్శనలు ఉన్నాయి.

ఎలా చేరుకోవాలంటే..

టెక్కలికి 5 కిలోమీటర్ల దూరంలోని రావివలస చేరుకునేందుకు బస్సులు, ఆటోల సౌకర్యం ఉంది. నౌపడా రైల్వేస్టేషన్ నుంచి, టెక్కలి రైల్వేస్టేషన్ నుంచి కూడా రావివలసకు చేరుకోవచ్చు. జిల్లా కేంద్రానికి 55 కిలోమీటర్ల దూరంలో రావివలస ఉంది.


## మహేంద్రగిరికి యాత్ర

హరిపురం, ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని మంగళవారం వేకువజాము నుంచే భక్తులు మహేంద్ర గిరులకు కాలినడకన యాత్ర ప్రారంభించారు. బుధవారం వేకువ జామున అక్కడికి చేరుకుని సూర్యోధయాన్ని వీక్షిస్తారు. వేలాది మంది ఇప్పటికే పంచాక్షరికి చేరుకుని ఆలయాలను సందర్శిస్తున్నారు. బీముని ఆలయం, కుంతీకోవెల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి భక్తులకు అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఆర్టీసీ అధికారులు పలాస నుంచి మందస మండలం సాభకోట వరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. కాలినడక దారిలో సింగుపురం వద్ద వైద్యాధికారులు శిబిరాన్ని ఏర్పాటు చేశారు.




# చురుగ్గా రహదారుల నిర్మాణం



మాడుగుల ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

గతంలో గోతులతో అధ్వానంగా తయారైన రహదారుల మరమ్మతుకు పైసా విడుదల కాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక గోతులు పూడ్చి తారురోడ్ల నిర్మాణానికి నిధులు విడుదల కావడంతో పనులు చురుగ్గా జరుగుతున్నాయి. మాడుగుల మండలంలో ఆరు రోడ్లకు రూ.90 లక్షలు మంజూర య్యాయి. రావికమతం నుంచి కింతలి, వీజేపురం నుంచి ఒమ్మలి, మాడుగుల బ్రాంచ్ రోడ్డు, ఎం.కోడూరు నుంచి ఖండివరం, జాలం పల్లి రోడ్లపై గోతులను పూడ్చి మరమ్మతు చేస్తున్నారు.

# తాచేరు వంతెనపై చెరుకులారి బోల్తా



బుచ్చయ్యపేట ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

బుచ్చయ్యపేట మండలం విజయరామరాజుపేట తాచేరు వంతెన పై చెరుకులారి బోల్తా పడిన సంఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే ఘాటి రోడ్డు చేరుకు కాటానుండి గోవాడ షుగర్ ఫ్యాక్టరీకి వెళ్తున్న ఏపీ 27 17 37 నెంబర్ గల చెరుకులారి మంగళవారం విజయరామరాజుపేట కల్వర్టు దాటుతున్నపుడు అదుపు తప్పి బోల్తా పడింది గత మూడు రోజులుగా ఫ్యాక్టరీ మరమతులు కారణంగా ఆగడంతో మంగళవారం నుండి చెరుకు రవాణా మొదలైంది .దీంతో చెరుకు లారీ లోడ్లు అధికంగా కట్టడంతో తాచేరువంతినపై ఉన్న గోతులకు లారీ అదుపుతప్పి బోల్తా పడింది .లారీ అదుపుతప్పి బోల్తా పడిన సమయంలో డ్రైవర్ లారీ నుండి దూకేశాడు దీంతో డ్రైవర్ కి ప్రాణాపాయం తప్పింది. లారీ బోల్తా సమయంలో ప్రక్కన ఎవరు లేకపోవడంతో ఎవరికి ఎటువంటి నష్టం కలగలేదు.

# వృద్ధుడిని తలపై బండరాయితో మోది హత్య చేసిన యువకుడు

## మద్యం మత్తులో ఘాతుకం

విశాఖపట్నం/వెంకోజీపాలెం,

మద్యం మత్తులో ఒక యువకుడు విచక్షణ కోల్పోయి బండరాయితో తలపై మోది వృద్ధుడిని హత్య చేశాడు. వెంకోజీపాలెం జంక్షన్‌లో సోమవారం అర్ధరాత్రి తర్వాత జరిగిన ఈ ఘటనకు సంబంధించి ఎంవీపీ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రామ్‌నగర్‌లోని పాత రఘు కాలేజీ సమీపంలో నివాసం ఉంటున్న కనటి ఆనందరావు (67) తాపీమేస్త్రీ. మద్యానికి బానిసైన ఆనందరావు నరాల సమస్యతోపాటు మానసిక రుగ్మతతో బాధపడుతున్నాడు. ఆనందరావును కుటుంబ సభ్యులు సోమవారం ఉదయం పెదవాల్తేరులోని ప్రభుత్వ మానసిక ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అక్కడ వైద్యుడికి చూపించిన తర్వాత తిరిగి ఇంటికి తీసుకొచ్చారు. ఆ సమయంలో మద్యం తాగడానికి కుటుంబ సభ్యులను ఆనందరావు డబ్బులు అడగ్గా, ఇవ్వకపోవడంతో ఇంట్లో నుంచి బయటకు వెళ్లిపోయాడు. రాత్రి 11 గంటల సమయంలో వెంకోజీపాలెం జంక్షన్‌లో హనుమాన్ విగ్రహం వద్ద ఉన్న నూడిల్స్ దుకాణం పక్కన ఫుట్‌పాత్‌పై ఆనందరావు కూర్చుని ఉన్నాడు. విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం చనమల్లుపేటకు చెందిన చనమల్లు శ్రీనివాసరావు (24) రాత్రి 12 గంటల సమయంలో ఆనందరావు కూర్చున్న సమీపంలోని నూడిల్స్ దుకాణం వద్దకు వచ్చాడు. శ్రీనివాసరావు గతంలో సీతమ్మధారలోని రాజుస్ కిచెన్‌లో తండూరీ మాస్టర్‌గా పనిచేసి, ప్రస్తుతం పీఎం పాలెంలో కొత్తగా ప్రారంభించిన రాజూస్ కిచెన్ బ్రాంచిలో పనిచేస్తున్నాడు. సోమవారం రాత్రి 10.30 గంటలకు పీఎం పాలెంలో పని ముగించుకున్న శ్రీనివాసరావు సీతమ్మధారలోని స్నేహితులను కలిసేందుకు బైక్‌పై వచ్చాడు. స్నేహితుడితో కలిసి వెంకోజీపాలెంలోని ఒక బార్‌లో మద్యం సేవించాడు. అక్కడి నుంచి తనకు పరిచయస్తుడైన నూడిల్స్ షాప్ నిర్వాహకుడి వద్దకు వచ్చాడు. ఆ సమయంలో మద్యం మత్తులో ఉన్న శ్రీనివాసరావు నూడిల్స్ దుకాణం పక్కన కూర్చుని ఉన్న ఆనందరావు వద్ద గట్టిగా అరిచాడు. దీంతో ఆనందరావు ఎందుకలా అరుస్తున్నావంటూ? ఆగ్రహం వ్యక్తంచేశాడు. ఆ సమయంలో ఇద్దరూ ఒకరినొకరు తోసుకోవడంతో మద్యం మత్తులో ఉన్న శ్రీనివాసరావు కిందపడిపోయాడు. అనంతరం లేచి ఆనందరావును కొట్టడంతో శ్రీనివాసరావును నూడిల్స్ దుకాణం నిర్వాహకుడు అడ్డుకున్నాడు. కొంతసేపు ఆగిన తర్వాత శ్రీనివాసరావు విచక్షణ కోల్పోయి ఒక్కసారిగా పక్కనే ఉన్న బండరాయిని తీసి ఆనందరావు తలపై మోదాడు. దీంతో ఆనందరావు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. హత్యచేసిన శ్రీనివాసరావు అక్కడి నుంచి భయంతో బైక్‌పై పీఎంపాలెం ఆర్‌హెచ్ కాలనీలో తాను ఉంటున్న రూమ్‌కు వెళ్లిపోయాడు. మంగళవారం ఉదయం పారిశుధ్య నిర్వహణ సిబ్బంది నూడిల్స్ దుకాణం వద్ద ఉన్న ఆనందరావు మృతదేహాన్ని చూసి యాచకుడు చనిపోయాడంటూ పోలీసులకు సమాచారం అందించారు.. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు సీఐ మురళీ తెలిపారు.

# కరకుదురులో పంట పొలాలను పరిశీలించిన సాన శ్రీనివాస్ ప్రసాద్ రావు



పెదపూడి ( **పబ్లిక్ రూల్** ప్రతినిధి)

కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో నీరు లేక రైతులు ఇబ్బందులు పడుతున్న పంట పొలాలను పరిశీలించిన పెద్దాడ డిసి చైర్మన్ సాన శ్రీనివాస్ ప్రసాద్ రావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాయుడు నాగేశ్వరరావు, ఈ సందర్భంగా సాన శ్రీనివాస్ ప్రసాద్ రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నీటి సంఘాలన్నీ ఏర్పడి రైతులకు ఏ విధమైన కష్టం లేకుండా అందరికీ అందుబాటులో ఉండి నీరు అందించాలన్నదే ధ్యేయంగా పనిచేస్తున్నామని, దీనిలో భాగంగా అనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు నీటి సంఘం అధ్యక్షులు, డిసి మెంబర్లు, నీటి పారుదల శాఖ అధికారులు అందరూ కూడా కష్టపడి పతి ఎకరానికి నీరు అందించాలని రైతులు అందరూ కూడా సుఖసంతోషాలతో ఈ రబీ పంట బాగా పండాలని, రైతులు అందరూ సమయనం పాటించి అందరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఎకరానికి కూడా నీరు అందించాలన్నదే మా ఉద్దేశం అని, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మమ్మల్ని నియమించడం జరిగిందని, దానిలో భాగంగా పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో కొద్దిగా నీటి ఎద్దడి ఉందని తెలిసి పరిశీలించడం జరిగిందని, రైతులకు నీటి ఎద్దడి లేకుండా చూడడం జరుగుతుందని పెద్దాడ బీసీ చైర్మన్ సాన శ్రీనివాస్ ప్రసాద్ రావు అన్నారు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాయుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ కరకుదురు గ్రామంలో చివర భూములకు నీరు అందడం లేదని మాకు కంప్లైంట్ రావడం జరిగిందన్నారు, దాని నిమిత్తం పరిశీలించడానికి రావడం జరిగిందని, ప్రజెంట్ నాన్ టర్న్ నడుస్తుందని రేపటి నుంచి టర్న్ లో రెండు రోజులు పాటు ఫుల్లుగా వాటర్ ఇస్తామని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రతి ఎకరం ఎండిపోకుండా నీరు అందించే బాధ్యత మాది అని అన్నారు, గ్రామంలో ఇవి చాలా చివర భూములని కాబట్టి పెదపూడి మండలం కైకవోలు గ్రామ రైతులు అందరూ కూడా సహకరించి కింద ఉన్న భూములకు నీరు వచ్చేటట్లు సహకరిస్తే చివర ఉన్న భూములు కి కూడా నీరు అందుతుందని రాయుడు నాగేశ్వరరావు తెలిపారు, ఈ కార్యక్రమంలో డిసిచైర్మన్ సాన శ్రీనివాస్ ప్రసాద్ రావు, ఇరిగేషన్ అసిస్టెంట్ సునీల్, సానా సతీష్, పాఠం శెట్టి రామన్న, పాఠం శెట్టి లక్ష్మన్న,నందిగం కృష్ణమూర్తి, ఎరుబండి రాజు, తోటకూర బూరయ్య, పెమ్మనబోయిన వెంకన్న, తోటకూర రాము మరియు రైతులు పాల్గొన్నారు,

# నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా వసుంధర గోల్డెన్ ఈగల్ ఎగ్జిబిషన్ ప్రారంభం

అన్నమయ్య జిల్లా మదనపల్లి **(ఆంధ్ర న్యూస్)**




మేనేజింగ్ పార్టనర్ ఆకుల మల్లికార్జున వెల్లడి అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణం,నీరుగట్టువారిపల్లె,చౌడేశ్వరి ఆలయం ఎదురుగా ఉన్న మైదానం నందు ఏర్పాటు చేసిన వసుంధర గోల్డెన్ ఈగల్ ఎగ్జిబిషన్ నేడు అనగా బుధవారం సాయంత్రం 6 గంటలకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా చేతులు మీదుగా ఘనంగా ప్రారంభించనున్నటకు ఎగ్జిబిషన్ మేనేజింగ్ పార్టనర్ ఆకుల మల్లికార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాని ఎమ్మెల్యేతోపాటు తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,టౌన్ బ్యాంకు చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,నాయకులు కలకడ వేణుగోపాల్ హాజరవుతున్నారన్నారు.ఒక నెలరోజుల పాటు ప్రతి రోజు సాయంత్రం 5 గంటల నుండి 10 గంటల వరకు ఎగ్జిబిషన్ జరుగుతుందన్నారు. పిల్లలు,పెద్దలు ఆహ్లాదకరమైన వాతావరణంలో గడపడానికి ఈ ఎగ్జిబిషన్ చక్కని వేదిక అన్నారు.ముఖ్యంగా రోబోటిక్ పక్షుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందన్నారు.కావున పట్టణ ప్రజలు మా ఎగ్జిబిషన్ సందర్శించి ఆనందంగా గడపాలని కోరారు.

# ప్లాస్టిక్ రహిత సమాజమే ధ్యేయం.

## భీమవరం టు టౌన్ సిఐ కాళీచరణ్



భీమవరం **(ఆంధ్ర న్యూస్)**

ప్లాస్టిక్ రహిత సమాజమే ధ్యేయముగా ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని, ప్రజలు అందరూ భాగస్వాములై ప్లాస్టిక్ ను విడనాడి ఆరోగ్యమును పరిరక్షించుకోవాలని భీమవరం టు టౌన్ సిఐ కాళీచరణ్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, భీమవరం పురపాలక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా కలక్టరు వారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్లాస్టిక్ నిషేద అవగాహన ప్రచార కార్యక్రమంలో భాగంగా బంటా కార్మికులతో ఉచిత వస్త్ర సంచులు (గుడ్డ) పంపిణీ కార్యక్రమాన్ని పట్టణంలోని నానాజీ ఎంటర్ప్రైజన్ ప్రాంగణములో మంగళవారం నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ జిల్లా కలక్టర్ నాగరాణి జిల్లా యావత్తు ప్లాస్టిక్ విస్మరించేలా ఒక ఉద్యమంలా కృషి చేస్తున్నారని, దీనికి స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ అధికారులు, సంపూర్ణ సహకారంతో సేవలు అందిస్తూ వస్తున్నారన్నారు. అవగాహన ప్రచార కమిటీ సభ్యులు కంతేటి వెంకట్రాజు, భట్టిప్రోలు శ్రీనివాసరావు, తటవర్తి పెదబాబు, అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, అరసవల్లి సుబ్రమణ్యం మాట్లాడుతూ భీమవరం పట్టణంలో ప్లాస్టిక్ ను నిషేదించాలని, ప్రతి ఒక్కరు గుడ్డ సంచులనే వాడాలని అన్నారు. కార్యక్రమ నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి ప్లాస్టిక్ రహిత సమాజ ప్రతిజ్ఞ నిర్వహించి సుమారు 100 మంది బంటా కార్మికులకు ఉచిత వస్త్ర సంచులు (గుడ్డ) పంపిణీ చేసామని, దీనికి స్పందించి తటవర్తి భాస్కరరావు అండ్ సన్స్ అధినేత తటవర్తి పెదబాబు 1000 వస్త్ర సంచులకు సౌజన్యం అందించారని తెలిపారు. కార్యక్రములో కార్మిక నాయకులు పాల్గొన్నారు.

# ఎన్.టి.ఎఫ్ శ్రీ సత్యసాయి జిల్లా మహిళా కార్యవర్గం ఎంపిక




ధర్మవరం **(ఆంధ్ర న్యూస్)**

నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ (ఎన్.టి.ఎఫ్ ) రాయలసీమ ప్రాంతీయ ఇన్చార్జ్ మోపిరి సూర్య ఆదేశాల మేరకు సోమవారం ధర్మవరం జాప్ ప్రెస్ క్లబ్ లో జిల్లా అధ్యక్షులు కోమెరి శ్రీవాసులు ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లా మహిళా కార్యావర్గాన్ని ఎంపిక చేశారు.అనంతరం అయన మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు డా. కంభా రవి బాబు సూచన మేరకు, రాష్ట్ర అధ్యక్షులు మానుపాటీ నవీన్ ఆదేశాల మేరకు స్థానిక ధర్మవరం జాప్ ప్రెస్ క్లబ్ నందు ఎన్ టి ఎస్ జిల్లా సమావేశంలో సత్యసాయి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా దేవరకొండ సరస్వతి,జిల్లా ఉపాధ్యక్షురాలుగా దేవరకొండ సువర్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శిగా సాకే సునీత,జిల్లా కార్యదర్శి గా దేవరకొండ చంద్రకళ ను ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమములో ఎన్ టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జల నాగేంద్ర జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జల రామకృష్ణ పాల్గొన్నారు.

# అనారోగ్యానికి గురైన వెంకటరమణకు రూ.2.50 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి

## మంత్రి కృషితో 5 రోజుల్లో ఆర్థిక సహాయం మంజూరు

## కార్యకర్తలకు అండగా.. నిలుస్తున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి




అన్నమయ్య జిల్లా రాయచోటి **(ఆంధ్ర న్యూస్)**

చిన్నమండెం మండలం, బోరెడ్డిగారిపల్లెకు చెందిన వెంకటరమణ అనారోగ్యంతో తిరుపతి పట్టణంలోని గంట న్యూరో హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు. ఇతనిని ఈనెల 19న రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్వయంగా న్యూరో హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా అతనికి అందుతున్న వైద్య సేవలను గురించి వైద్యులతో చర్చించి, త్వరగా కోలుకునే విధంగా మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని వైద్యులను కోరారు. అతని ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి... తనవంతుగా కృషి చేసి 5 రోజుల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 2.50 లక్షలను మంజూరు చేయించారు. ఈ మేరకు నేడు సీఎం ఆఫీస్ నుంచి లెటర్ ఆఫ్ క్రెడిట్ కూడా జారీ చేయడం జరిగింది. కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా వెంటనే నేనున్నానంటూ మంత్రి రాంప్రసాద్ రెడ్డి అండగా నిలుస్తున్నారు. ఈ మేరకు ఆయన చొరవ చూపడం పట్ల కార్యకర్తలు తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఆర్థిక సహాయం మంజూరు కావడానికి కృషి చేసిన మంత్రివర్యులకు వెంకటరమణ మరియు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# కరకుదురు లో ఘనంగా శివపార్వతుల కళ్యాణం



పెదపూడి ( **పబ్లిక్ రూల్** ప్రతినిధి)

కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానంలో శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా హితకారిణి సమజం మాజీ డైరెక్టర్ వుండ్రు సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సింగినీడి నాగ తిరుపతిరావు మాట్లాడుతూ ఈరోజు శ్రీఅన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానంలో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది అన్నారు, ఈ కళ్యాణ మహోత్సవంలో కాకర్ల పూడి రాయపరాజు, ప్రాణుషా దంపతులు చే కళ్యాణ మహోత్సవం జరిగిందన్నారు, కరకుదురు గ్రామంలో ఉన్న దేవాలయం సాక్షాత్తు కాశీలో ఎలాగైతే విశ్వేశ్వర స్వామి వెలసి ఉన్నాడో అదేవిధంగా మా గ్రామంలో ఉన్నారని, ఈ విధంగా గుడి ఉండడం ఎదురుగా తూర్పు వైపున కాశీలో గంగానది ప్రవహిస్తుందో అదేవిధంగా మా గ్రామంలో గుడి ఎదురుగా తూర్పు వైపున గోదావరి నది ప్రవహిస్తుందని, ఈ విధంగా చెప్పాలంటే చిన్న కాశీ గా మా గ్రామాన్ని చెప్పుకోవచ్చు అన్నారు, గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా శివరాత్రి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగిందన్నారు, శివరాత్రి పురస్కరించుకుని ఈ ఆలయంలో భారీ ఎత్తున అన్నా సమారాధన చేయడం జరిగిందని, ఈ కార్యక్రమాలన్నీ చక్కగా జరిపిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను భక్తులను కాశీ విశ్వేశ్వర స్వామి ఎల్లవేళలా గ్రామ ప్రజలను కాచి కాపాడాలని హితకారిణి సమాజం మాజీ డైరెక్టర్ వుండ్రు సత్యనారాయణ అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వుండ్రు చంద్రకళ సత్యనారాయణ,సింగినీడి దత్తుడు , సాన శ్రీను, సాన రాంబాబు, కర్నిడి వీరబాబు, పాఠం శెట్టి త్రిమూర్తులు,అడపా పెద్ద, పాఠం శెట్టి మల్లేశ్వరరావు, యెండ్రు వీర్రాజు చౌదరి, పాఠం శెట్టి రామన్న, అడబాల బుజ్జి,పేకేటి వెంకటేశ్వరరావు, అడపా మల్లేశ్వరరావు, అడపా గోవిందు, మరియు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు,

# పలవలి బాటలో పయనిద్దాం - అదే ఆయనకు ఘన నివాళి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు

## - పలవాలి రామకృష్ణారెడ్డి నాలుగవ వర్ధంతి సభ



అన్నమయ్య జిల్లా మదనపల్లి **(ఆంధ్ర న్యూస్)**

పలవలి రామకృష్ణారెడ్డి బాటలో పయనిద్దామని, అదే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు అన్నారు. మంగళవారం సిపిఎం సీనియర్ నేత పలవలి రామకృష్ణారెడ్డి నాలుగవ వర్ధంతి సభ సిపిఎం కార్యాలంలో జరిగింది. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టిన రామకృష్ణారెడ్డి బాగా చదువుకుని న్యాయవాదిగా ఎందరో పేదలకు పైసా ఫీజు తీసుకోకుండా సేవలందించారని కొనియాడారు. భూస్వామి కుటుంబంతో సంబంధం కలుపు కున్నా, గొప్పగా బతికేందుకు అవకాశాలున్నా సిపిఎం బాటను మాత్రం వీడలేదన్నారు. మదనపల్లి స్పిన్నింగ్ మిల్లు, మండపల్లి మోటార్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చెయ్యడంలో పలవలి కీలకపాత్ర పోషించాడని వివరించారు. నిరంతరం మూఢ విశ్వాసాలకు వ్యతిరేకంగా ప్రచారం చేసాడని, కమ్యూనిస్టు రాజ్యం ఏర్పాటు చెయ్యడం ద్వారానే పేదల కష్టాలు తీరతాయాని అందుకు పోరాటమే సరైన మార్గమని నమ్మి ఆచరించాడని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ, కష్టజీవులను ఐక్యం చేసి సమసమాజ స్థాపనకు కృషి చేయడమే ఆయనకు ఘనమైన నివాళి అన్నారు. సిపిఎం నాయకులు హరిశర్మ మాట్లాడుతూ కడవరకు పేదల అభివృద్ధి కోసం కృషి చేసాడని అన్నారు. విలాసవంతమైన జీవితం గడపడానికి అవకాశాలు ఉన్నా కూడా నిరాడంబరంగా జీవించడానికి అన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా అందరినీ మిత్రమా అని సంభోదిస్తూ ఆత్మీయతను పంచేవాడని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నరసింహ, రఘునాథ్, నాగరాజు, సీఐటీయూ నాయకులు నారాయణ, రమణ, కృష్ణమూర్తి, విద్యార్థి నాయకులు జయబాబు, ఆఫ్రిద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల రోజు సెలవును ప్రకటించండి..

## -కలెక్టర్, విద్యాశాఖ అధికారులను కోరిన యుటిఎఫ్



భీమవరం **(ఆంధ్ర న్యూస్)**

ఫిబ్రవరి 27వ తేదీన ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి జరగనున్న శాసనమండలి ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలకు సెలవు ప్రకటించాలని యుటిఎఫ్ పశ్చిమగోదావరి జిల్లా కమిటీ జిల్లా కలెక్టర్ సిహెచ్ నాగరాణికి జిల్లా విద్యాశాఖ అధికారి ఈ నారాయణ లకు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. వినతిపత్రం అందించిన వారిలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పిఎస్ విజయరామరాజు ప్రధాన కార్యదర్శి ఏకేవీ రామభద్రం గౌరవాధ్యక్షులు సిహెచ్ పట్టాభి రామయ్య కోశాధికారి పి. క్రాంతి కుమార్ ఉన్నారు

# రక్షిత మంచినీటి సరఫరాను పరిశీలించిన కౌన్సిల్ సభ్యులు




రామచంద్రపురం **(ఆంధ్ర న్యూస్)**

స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి ఆధ్వర్యంలో మంగళవారం కౌన్సిల్ సభ్యులందరూ వెల్ల గ్రామంలో వున్న రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని పరిశీలించారు.


పట్టణ పరిధిలో కలుషిత నీరు వస్తోందని ప్రజలనుంచి వస్తున్న పిర్యాదుల మేరకు కౌన్సిల్ సభ్యులు అందరూ వెళ్ళి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను, ప్లాంట్ లో శాన్డ్ బెడ్లు, క్లారిఫైలను, లో లిఫ్ట్ పెంపు, క్లీర్ వాటర్ పెంపు హౌస్, రోడ్లు, కొబ్బరి మొక్కలు, వివిధ రకాల ఫలాలకు చెందిన మొక్కలను పరిశీలించారు. పట్టణ ప్రజలకు పరిశుభ్రమైన రక్షిత మంచినీటిని అందించేందుకు అధికారులు నిరంతరం కృషి చేయాలని చైర్ పర్సన్ ఆదేశించారు. రంగు మారిన నీళ్ళు రావడం గమనించి, వెంటనే మరమ్మతులు చేయాల్సిందిగా ఆదేశించారు. రక్షిత మంచినీటి సరఫరా లో తలెత్తుతున్న సమస్యలు వాటి పరిష్కారానికి సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఇంజనీర్లను రప్పించి, సమస్య పరిష్కారానికి కృషి చేయాలని చైర్ పర్సన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అయ్యప్పనాయుడు, డి ఈ శ్రీకాంత్, వైస్ చైర్మన్ కోలమూరి శివాజీ, చీఫ్ విప్ సాయి ప్రసాద్ వాద్రేవు, కౌన్సిలర్ లు అంకం శ్రీనివాస్, కేతా శ్రీను,నల్లా అంజమ్మ, తోట అమ్మాజీ, పెంటపాటి దేవి, పోతంశెట్టి శ్యామలత , బాసిన నాగమణి, కోటిపల్లి లక్ష్మీ శివాజీ, బావాలు మంగామణి, గాదె సీతామహాలక్ష్మి, షేక్ మస్తాన్, తదితరులు ఉన్నారు.

# ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న శివాలయాలు.

కె .కోటపాడు( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని పలు శివాలయాల్లో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. మండలంలోని కె .కోటపాడు సింగన్న దొరపాలెం చంద్రయ్యపేట ఆర్లి గొండు పాలెం మేడిచర్ల ఏ.కోడూరు ఆనందపురం లంకవానిపాలెం గ్రామాల్లో శివాలయాలు, పైడం పేట గ్రామంలో ఈశ్వరమ్మ తల్లి ఆలయం ఆయా శివాలయాల్లో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఆయా గ్రామాల ప్రజలు అవసరమైన ఏర్పాట్లు చేశారు. కె.కోటపాడు శివాలయంలో స్థానిక తెలుగుదేశం నాయకులు డోకల లక్ష్మీనరసింహమూర్తి సర్పంచ్ ఎర్రంశెట్టి భవాని గురయ్య ఆధ్వర్యంలో సాయింత్రం ముగ్గుల పోటీ మధ్యాహ్నం అన్నదానం రాత్రికి శివాలయంలో రుద్రాభిషేకాలు నిర్వహిస్తున్నారు. చంద్రయ్యపేటలోని బాట మల్లేశ్వర దేవాలయంలో కూడా బుధవారం అన్నదానం జరగనుంది. పలు దేవాలయాల్లో సాంసృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు





# కృష్ణ దేవి పేట పీహెచ్ సి డాక్టర్ హరి ప్రవీణ్ కు ఆత్మీయ వీడుకోలు

గొలుగొండ –

గొలుగొండ మండలం కృష్ణాదేవిపేట పీహెచ్ సీ ఐదేళ్ల గా వైద్యాధికారి విధులు నిర్వహిస్తున్న ఎన్.హరిప్రవీణ్ పీజీ మత్తు వైద్యవిద్యార్థిగా సీటు విశాఖపట్నం అంద్ర మెడికల్ కళాశాలలో ప్రవేశం పొందుటకు అర్హత సాదించారు. దీంతో మంగళవారం అల్లూరిసీతారామరాజు పార్కులో పీహెచ్ సీ వైద్యాధికారిణి డాక్టర్ ఎస్.గ్రాయత్రి ఆద్వర్యంలో వైద్యాధికారికి అత్మీయ అభినందన వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పీహెచ్ సీ పరిధిలో గిరిజన మైదాన ప్రాంతాల రోగులకు ఆయన అంకిత భావంతో సేవలందించారని కోనియాడారు. సహోద్యోగులతో కుటుంబ సభ్యులుగా కలిసి మెలిసి సోదరిభావంతో మెరుగైన వైద్యసేవలందించేలా సూచనలు సలహాలు అందించేవారన్నారు. ఈ ప్రాంతంలో వైద్యాధికారి హరిప్రవీణ్ ప్రజలు ,రోగులు మన్ననలు పొందుతూ అందిరి సుపరిచితుడుగా మారారన్నారు. రోగులకు వైద్య సేవలు అందించడమే కాకుండా రోగి పూర్తిగా మెరిగెయ్యేవరకు వైద్య సేవలు అందే విధంగా చర్యలు చేపట్టే వారిని అందరూ కొనియాడారు. అనంతరం పలువురు ఆయనను దుస్సాల్వాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలోస్థానిక వైద్యాధికారిణి ఎస్. గ్రాయత్రి, గొలుగొండ వైద్యాధికారులు శ్యామ్ కుమార్,కీర్తి, డౌనూరు వైద్యాధికారి వరప్రసాద్, హరి ప్రవీణ్ సతీమణి సౌమ్య, విరామ ఆర్ అండ్ బీ ఈఈ కేశవరావు , విరామ హెచ్ ఎం జి.రత్నాజీ, పీహెచ్ ఎన్ ఎల్. సావిత్రి, హెచ్ వీ వరలక్ష్మి, పి.లక్ష్మీ, ఎంపీహెచ్వో సత్యనారాయణ, పీహెచ్ సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మేడిచర్ల పాఠశాలలో విద్యార్థుల వీడ్కోలు సంబరాలు.

కె .కోటపాడు: ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

మండలంలోని మేడిచర్ల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో పాఠశాల విద్యార్థులు వీడ్కోలు సంబరాలు జరుపుకున్నారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు జి. శివానంద ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూడి నారాయణమూర్తి ఎస్ఎంసి వైస్ చైర్మన్ ఎం. దేవి తదితరులు పాల్గొన్న ఈ వార్షికోత్సవ సంబరాల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి మెలకువలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.




# దొంగ నోట్ల ముద్రణకు చైనా సామగ్రి

## కలర్స్ సెక్యూరిటీ పేపర్ల దిగుమతి

## ఢిల్లీ కస్టమ్స్ అధికారుల అలర్ట్‌తో గుట్టురట్టు

## నరసాపురానికి చెందిన మహ్మద్ ఇస్మాయిల్ ఖాన్ అరెస్టు

## సెక్యూరిటీ పేపర్‌లు, ప్రింటర్‌ల స్వాధీనం

నరసాపురం, ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

చైనా నుంచి కలర్ సెక్యూరిటీ పేపర్స్ దిగుమతి చేసుకుని ఆధునిక ప్రింటర్‌లు, స్కానర్‌ల సహాయంతో దొంగ నోట్లు ముద్రించేందుకు ప్రయత్నించిన మహ్మద్ ఇస్మాయిల్ ఖాన్‌ను అరెస్ట్ చేసినట్టు నరసాపురం టౌన్ సీఐ యాదగిరి తెలిపారు. శుక్రవారం సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణానికి చెందిన మహ్మద్ ఇస్మాయిల్ ఖాన్ సులభంగా డబ్బు సంపాదించాలన్న ఆశతో దొంగ నోట్లు ముంద్రించి చెలామణి చేయాలని యోచించాడు. ఇందుకు ఆలీబాబా వెబ్‌సైట్ ద్వారా చైనా నుంచి సెక్యూరిటీ కలర్ పేపర్‌లను రప్పించాడు. నోట్లు ముద్రణకు ఆధునిక టెక్నాలజీతో ఉండే ప్రింటర్, స్కానర్‌ను కొనుగోలు చేశాడు. గుట్టుగా కొంత పేపర్‌ను వినియోగించి రూ.500 నోట్లను ముద్రించాడు. అయితే ఆనోట్లు సక్రమంగా రాకపోవడంతో పేపర్‌లో లోపం ఉందని వాటన్నింటిని చించివేశాడు. అయితే నిందితుడు ఆలీబాబా వెబ్‌సైట్ ద్వారా సెక్యూరిటీ పే పర్‌ను దిగుమతి చేసుకున్న విషయాన్ని ఢిల్లీ కస్టమ్స్ అధికారుల నోటీసుకు వచ్చి ంది. వెంటనే ఢిల్లీ అధికారులు విజయవాడ కస్టమ్స్ అధికారులను అలర్ట్ చేశా రు. సీనియర్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధి కారి నాగభూషణం ఆధ్వర్యంలో ఒక బృం దం నరసాపురం వచ్చి పోలీసుల సహాయంతో నిందితుడు గృహంలో సోదాలు జరిపారు. ప్రింటింగ్ సామగ్రితోపాటు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసకుని నిందితుడుని అరెస్ట్ చేసినట్టు సీఐ యాదగిరి తెలిపారు. సమావేశంలో ఎస్ఐ ముత్యాలరావు, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# పాకలపాటి రఘు వర్మ గెలుపుకై ఎన్నికల ప్రచారం మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో

కొయ్యూరు( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాడేరు నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే శ్రీమతి గిడ్డి ఈశ్వరి పాడేరు నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో ఈరోజు కొయ్యూరు మండలంలో ఉన్నటువంటి స్కూలు ఉపాధ్యాయులను కలిసి కూటమి పార్టీ మద్దతిస్తున్నటువంటి శ్రీ పాకలపాటి రఘు వర్మ మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు




# ఏం. ఎల్. సి. ఎన్నికల ప్రచారం

కొయ్యూరు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

గిడ్డి ఈశ్వరి అదేశాలతో. కొయ్యూరు మండలం లో ఉపాధ్యాయ ఏం. ఎల్. సి. ఎన్నికల ప్రచారం నిర్వహించిన తెలుగు దేశం పార్టీ నాయకులు. మండలం లో రావాణాపల్లి పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి కూటమి పార్టీ లు మద్దతిస్తున్న శ్రీ పాకల పాటి రఘు వర్మ మొదటి ప్రాదాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటి తో గెలిపించాలని ఉపాధ్యాయులు నీ కోరారు.



# సంవత్సరం పైనే వాటర్ లీకేజీ లు, ఐదు రోజులుగా నీటి కష్టాలు.

కొయ్యూరు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం రావణాపల్లి పంచాయితీ లోని తోటలూరు గ్రామంలో ఐదు రోజులుగా నీటి కష్టాలు చవిచూస్తున్నాయి. సుమారుగా సంవత్సరం పైనే పైపుల వద్ద వాటర్ లీకేజీలు దర్శనమిస్తున్నప్పటికీ ఎవరూ పట్టించుకోలేదు. పైపుల నుండి వాటర్ లీక్ అవుతుందని ఐదు రోజుల క్రితం వాటర్ ట్యాంక్ కి చెందిన మోటార్ ఆపుచేసి మరమ్మతులు పూర్తిస్థాయిలో చేయకుండా పైపైనే చేసి వదిలేస్తున్నారు. దీంతో ఐదు రోజుల నుండి నీటి కష్టాలతో తోటలూరు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పైపులు డామేజ్ అయి వాటర్ లీక్ అవుతుందని దానిని వెంటనే మరమ్మతులు చేయించాలని గ్రామస్తులు సంవత్సరం క్రితం చెప్పినప్పటికీ ఇప్పటివరకు చేయకుండా తాత్సారం చేయడం గమనార్హం. పూర్తిస్థాయిలో మరమ్మతులు ఎప్పుడు చేస్తారో? నీటి కష్టాలు ఎప్పుడు తీరుస్తారో? చూడాలి మరి.

# శివ పూజకు వేళాయే

## విద్యుత్ కాంతుల్లో విజయనగరంలోని పశుపతినాదేశ్వర ఆలయం

## - నేడు మహా శివరాత్రి

## -ముస్తాబైన శైవ క్షేత్రాలు



విజయనగరం( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)


శివరాత్రి పర్వదినానికి జిల్లాలోని ప్రముఖ ఆల యాలు ముస్తాబయ్యాయి. విద్యుద్దీపాలంకర ణతో శోభాయమానంగా కనిపిస్తున్నాయి. లింగోద్భవ సమయంలో శివయ్యను ఆరాదిస్తే సకల దోషాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. రాత్రి 11.30 నుంచి అర్ధరాత్రి 1 గంట మధ్య లింగోద్భవ కాలంగా భావిస్తారు. శివరా త్రి రోజున శివున్ని ఆరాదించి, ఆ రాత్రంతా జాగారం చేసి, శివనామాలు, కీర్తనలు జపించి ఉదయాన్నే శివుడికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహిస్తే మంచి జరుగుతుందని పురాణాలు చెబుతున్నా యి. బుధవారం శివాలయాలకు భారీగా భక్తులు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. జిల్లాలోని పుణ్యగిరి, ధర్మవరం సన్యాశేస్వ రాలయం, జయతి శివాలయంతో పాటు విజయనగరం, బొబ్బిలి, నెల్లిమ ర్ల, గజపతినగరం తదితర ప్రాంతాల్లోని శైవ క్షేత్రాల్లో మహాశివరాత్రి పూజలకు ఏర్పాట్లు పూర్తిచేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు, క్యూలైన్లు, తదితర ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అంబే ద్కర్ అధికారులకు ఆదేశించారు. పుణ్యగిరి, నెల్లిమర్ల తదితర ముఖ్యమైన ప్రాంతాల్లో క్యూలైన్లు, పార్కింగ్ ఏర్పాట్లను ఎస్పీ వకూల్ జిందాల్ మంగళవారం పర్యవేక్షించారు.

# 10 పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

## జిల్లా కలెక్టర్ నాగరాణి

భీమవరం:( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ఏదైనా సాధించగలరని, జిల్లాలోని పదవ తరగతి విద్యార్థులు నూరు శాతం ఫలితాలను సాధించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలోని అన్ని జిల్లా



పరిషత్ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమాన్ని గూగుల్ మీట్ ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి రామకృష్ణ మిషన్ నుండి స్వామి సేవ్యానంద్ పాల్గొని పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఈరోజు పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమాన్ని జిల్లా అంతట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 13 వేల మంది విద్యార్థులకు గూగుల్ మీట్ ద్వారా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 1500 మంది ఉపాధ్యాయులు కూడా పాల్గొనడం జరిగిందన్నారు. విద్యార్థులు ఆత్మస్థైర్యంతో చదివితే సాధించలేనిది ఏమీ లేదని, జిల్లాలో 10వ తరగతి పరీక్ష ఫలితాలు నూరు శాతం సాధించే దిశగా స్వామీజీతో విద్యార్థులకు ప్రత్యేక ప్రోత్సాహక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జీవితంలో ముందుకు సాగాలంటే పిల్లలకు ధైర్యం అవసరం అన్నారు. ఖచ్చితంగా పిల్లలు ప్రతి అంశాన్ని గుర్తు పెట్టుకోవాలని, ముఖ్యమైన అంశాలను సైడ్ హెడ్డింగ్స్ గా వ్రాయాలన్నారు. చదువుతోపాటు మానసికంగా, ధైర్యంగా ఉండటానికి స్వామీజీ మాటలు దోహదపడతాయన్నారు. స్వామీజీ తెలియజేసిన విషయాలు పదవ తరగతి పరీక్షల వరకే కాదని, జీవితంలో ఎదుర్కొనే సమస్యలకు కూడా పరిష్కారంగా ఉపయోగపడతాయాన్నారు. రాజమండ్రి రామకృష్ణ మిషన్ నుండి స్వామి సేవ్యానంద్ విద్యార్థులతో గూగుల్ మీట్ ద్వారా మాట్లాడుతూ సమస్త శక్తి మీలోనే ఉంటుందని, మీరు ఏదైనా సాధించగలరని స్వామి వివేకానందని గుర్తు చేస్తూ తెలిపారు. శక్తి అనేది ప్రతి ఒక్కరిలో సమానంగానే ఉంటుందని, మనం ఏదీ ఆలోచిస్తే అదే జరుగుతుందన్నారు. నేను సాధించగలను అని ఎప్పుడు అనుకుంటూ ఉండాలన్నారు. దీనికి ఉపమానంగా "గొర్రె సింహం" కథను ఉదహరించారు. ప్రభుత్వ పాఠశాలలో అర్హత గల ఉపాధ్యాయులతో మెరుగైన బోధన జరుగుతుందని, అలాగే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కూడా బాగా అభివృద్ధి చెందాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదవడం ఎంతో ఉత్తమమైనదని, నాణ్యతగల విద్య, స్వతహాగా జీవించగలిగే తెలివితేటలు అలవడతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నామంటే జీవితంలో ఏదో పెద్దది సాధించగలుగుతాం అనేది కచ్చితంగా చెప్పవచ్చన్నారు. పదో తరగతి పరీక్షలో వచ్చిన మార్కులే పైతరగతులలో, ఉన్నత స్థానాలను పొందటంలో దోహదపడతాయన్నారు. చెడు ఆలోచలను నియంత్రించాలని, ఒక విషయంపై ఆలోచన చేసి దాని గురించే కలగనాలని, దాని గురించి ఆలోచించాలని అప్పుడే లక్ష్యాన్ని కచ్చితంగా సాధించగలుగుతామన్నారు. ప్రతి పనికి టైం మేనేజ్మెంట్ చాలా ముఖ్యమన్నారు. 24 గంటలు సమయాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. కొంతమంది ఇష్టమైన సబ్జెక్టుకు మాత్రమే ఎక్కువ సమయాన్ని కేటాయిస్తారని, అది సరైనది కాదని, మీకు ఏ సబ్జెక్ట్ ను అయితే కష్టంగా భావిస్తారో ఆ సబ్జెక్టుపై ఎక్కువ సమయాన్ని కేటాయించి అన్ని సబ్జెక్టులు సమానంగా ఉండేలా చూసుకోవాలన్నారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండి చదువుపై ఏకాగ్రత చూపాలన్నారు. అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే ప్రతి వేకువజామున లేవడం, కులమతాలకు అతీతంగా వారికి ఇష్టమైన భగవంతుని ఫోటో చూడడం, తల్లిదండ్రులను చూడడం, స్నానం చేసే ముందే పది నుండి 20 నిమిషాల్లో వరకు యోగాను అభ్యసించాలన్నారు. యోగా సాధన వలన ఏకాగ్రత పెరుగుతుందని, తక్కువ సమయంలో ఎక్కువ పాఠాలు చదవడానికి దోహదపడుతుందన్నారు. స్నానం చేసిన వెంటనే ఒకటి, రెండు నిమిషాలు ఏ ఆలోచన లేకుండా కళ్ళు మూసుకుని ధ్యానం చేయాలని విద్యార్థులకు హితవు పలికారు. ఇలా సాధనం చేయడం వల్ల ప్రతి విద్యార్థులో ఆత్మస్థైర్యం ఏకాగ్రత పెరిగి మంచి ఫలితాలను సాధించగలుగుతారని తెలిపారు. పరీక్ష రాసే అరగంట ముందు మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలని, ఏమి చదవకూడదని సూచించారు. పరీక్షలు మనల్ని నిరూపించుకోవడానికి ఉన్న ఒక అవకాశంగా మాత్రమే ఫీల్ అవ్వాలని తెలిపారు. గూగుల్ మీట్ లో జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, జిల్లాలోని పాఠశాలల ఉపాధ్యాయులు, పదవ తరగతి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శివగిరి దర్శనం త్రిజన్మ పాప సంహారం

## శ్రీశివగిరి క్షేత్ర సద్గురు మల్లి ఖార్జున శర్మ ఆధ్వర్యంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

విజయవాడ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)







విజయవాడ నగరము నడిబొడ్డులోని శ్రీ వాగ్దేవి క్షేత్రంలోని రుద్రునికి ప్రీతికరమైన అభిషేక అర్చనలు బిల్వదల అర్చనలు. పంచామృతాలు చితభస్మములతో భక్తజన కోటి చే పూజలు అందుకున్నారు . క్షేత్ర సద్గురు మల్లికార్జున శర్మ ఆధ్వర్యంలో మహా రుద్రునికి నెలలో ప్రతి సోమవారము ఆరుద్ర నక్షత్రం నందు మరియు త్రయోదశి నాడు చితా బస్వముతో మహా రుద్రునికి అభిషేకాలు అశేష భక్త సమక్షంలో దేదిభ్యోమానంగా నిర్వహించబడుతున్నాయి. నగరంలోని మొగల్రాజపురం కొండపైన నుండే త్రినేత్రుడు నగరంలోని నలువైపులకు త్రిశూలధారిగా దర్శనం ఇస్తున్నారు ఈ భాగ్యాన్ని నగర ప్రజలకు శ్రీ శివగిరి వాగ్దేవి క్షేత్రం సద్గురు మల్లికార్జున శర్మ కల్పించిన దర్శన భాగ్యాన్ని భక్తులు కొనియాడడం విశేషం. శ్రీ శివగిరి క్షేత్రంలో మహా రుద్రుని దర్శించుకుని పూజాది అభిషేకాలు నిర్వహించుకున్న శివ భక్తుల కు కోరిన కోర్కెలు నెరవేరడం ఈ క్షేత్ర మహిమగా ఉంటుంది. శ్రీ శివగిరి క్షేత్రంలో మహా రుద్రునికి నిత్య కైంకర్యాలు పూజాధికాలే కాక పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేయడంపై మల్లికార్జున్ శర్మ పై శివ భక్తులు అభినందనలు తెలుపుతారు. ఈ క్షేత్రం యొక్క ప్రత్యేక విశిష్టతలు 36 అడుగుల పంచముఖ మహా లింగ%శీ % 12 అడుగుల ఎత్తులో నందీశ్వరుడు 40 అడుగుల ఎత్తులో ఉన్న ఓంకార స్థూపం హిమాలయాల్లోని హిందూ సాధు సాంప్రదాయాల ప్రకారం పూజాధి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు పంచముఖ అర్ధనారీశ్వరుడు 'దత్తాత్రేయ హరిహర శివ పరివారం భక్తులకు కనువిందు చేస్తాయి. మల్లికార్జున శర్మ మాటల్లో పూర్వజన్మ సుకృత ఫలంగా జన్మనిచ్చిన తల్లిదండ్రులు శివ భక్తులు కావడం శివ అనుగ్రహం తల్లిదండ్రుల ద్వారా తనకు కలగటం శివసంకల్పమస్తుగా వరించందన్నారు తల్లిదండ్రులు శివ భక్తులు కావడం అదృష్టం న్యాయవాది వృత్తిలో ఉన్న నాకు ఒక రాత్రి కలలో శివ దర్శనం కలిగి శివలింగ ప్రతిష్టాపన చేయమని సంకల్పించడంతో శివానుగ్రహంతో శ్రీ శివగిరి క్షేత్రంగా విరాజిల్లుతున్న శివగిరి, వ్యవస్థాపకులు మల్లికార్జున శర్మ క్షేత్ర మహిమలను వివరించారు (ఫోటో) రైట్ అప్స్ అండ్ ఫొటోస్ 1) శ్రీ శివగిరి క్షేత్ర స్థాపకులు శివగిరి మల్లికార్జున శర్మ 2) శివ పరివారంతో అలరిస్తున్న క్షేత్రం 3) పంచముఖ శివలింగం

# కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖరం గెలుపుకు కృషి చేయాలి

## కూటమి నాయకులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ

తాడేపల్లిగూడెం ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయమే లక్ష్యంగా అందరూ ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను కోరారు. మంగళవారం తాడేపల్లిగూడెం నియోజకవర్గం పలు ప్రైవేట్ ఉపాధ్యాయులను,స్థానిక ఉద్యోగులను కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్సీ ఓట్లను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల నారాయణమూర్తి, వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, అడపా ప్రసాద్, పాలూరి వెంకటేశ్వరరావు,మద్దాల మణికుమార్, పైబోయిన వెంకటరామయ్య, నల్లగంచురాంబాబు,అడబాల మురళి, చాపల రమేష్,బైనపాలేపు ముఖేష్,గట్టిమ్ నాని, పిడుగు రామ్మోహన్ బ్రదర్స్,అనిల్,అడ్డగర్ల సూరి, మట్టా రామకృష్ణ,శ్రీను, సూరప్ప శ్రీను, సాయి, లక్ష్మణ్ రెడ్డి,కసిరెడ్డి మధులత,కటికి రెడ్డి కల్యాణి, లక్ష్మీ ప్రసన్న,మధు మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ కోదండరామస్వామి దేవస్థానం అభివృద్ధికి పనులకు 198965 రూపాయలు విరాళం

హనుమాన్ జంక్షన్ ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో అభివృద్ధి పనులకు తుమ్మల సుబ్బారావు రూ 5000, తుమ్మల గోవర్ధన్ రావు రూ5116, అట్లూరి శ్రీనివాసరావు రూ 5116, ఎర్ర ఉదయ భాస్కర్ రూ 1116, అడుసుమిల్లి మనోహర్ రూ 20000, పరుచూరి నాగార్జున రూ 1000, తుమ్మల రమణ రూ 5058, వడ్లపట్ల వీరాంజనేయులు రూ 16000, దాసరి లతీష్ కుమార్ రూ 2011, ఓబిళ్ళనేని నాగరాజు రూ 5116 గోగినేని ప్రవీణ్ రూ 2000, శృంగవరపు నాగ వీర వెంకట పద్మ కుమారి రూ 10116, చలసాని ఆంజనేయులు రూ 25000, మొవ్వ రోహిత రూ 18500, సూరపనేని రాము రూ 3000, పరుచూరి రాధాకృష్ణమూర్తి రూ 25000, జి రమేష్ రూ 1116, కొల్లిపర శ్రీనివాస్ రూ 10116, బొబ్బ వెంకట రామకృష్ణ రూ 1120, డాక్టర్ యనమదుల రమేష్ రూ 5000, పరుచూరి ప్రేమ్ కుమార్ రూ 2000, పొట్లూరి సీతారాం ప్రసాద్ రూ 5116, చాపరాల వెంకట నాగ ఫణింద్ర రూ 5116, ఉప్పల కిరణ్ కుమార్ రూ 5116, అట్లూరి రాజశేఖర్ రూ 5000, సుగసాని శ్రావణి రూ 10116 రూపాయలు విరాళం అందజేసినట్లు శ్రీ కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ కోశాధికారి పరుచూరి సుకన్య తెలియజేశారు. ఈ సందర్భంగా పరుచూరి సుకన్య మాట్లాడుతూ కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధికి పనులకు ఈ వారం 198965 రూపాయలు వచ్చినట్లు తెలియజేశారు. అభివృద్ధి పనులకు ఇప్పటివరకు 388595 విరాళాలు వచ్చాయని విరాళాలు అందజేస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధి పనులకు నిధుల సేకరణలో తమ వంతు సహకారాన్ని అందిస్తున్న పరుచూరి ధన కోటేశ్వరరావు, పరుచూరి ప్రసాద్, పరుచూరి రామకృష్ణ లకు ఆమె అభినందనలు తెలియజేశారు

# విజయవంతంగా ముగిసిన జ్ఞానజ్యోతి కార్యక్రమం

( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



18 వ తారీఖు నుండి నేటి వరకు జరిగిన జ్ఞాన జ్యోతి కార్యక్రమం విజయవంతముగా ముగిసింది. ఎమ్ ఈ వో శ్రీ రామ్ బాలా సింగ్ మాట్లాడుతూ ఈ తరహా శిక్షణ కార్యక్రమం అంగన్వాడీ కార్యకర్తలకు మొదటిసారి అయినా సరే ప్రతీ ఒక్క కార్యకర్త చాలా ఉత్సాహముగా పాల్గొన్నారు .మంగళవారం చివరిరోజున కార్యకర్తలు అనేక కృత్యాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. నాగేశ్వరరావు , అంగన్వాడీ సూపెర్వైజర్లు శాంతి శిరీష, ధనలక్ష్మి, డీఆర్పీలు, రాజారత్నం, దేవి, శివశంకర్ రెడ్డి, సీఆర్పీలు పాల్గొనగా అంగన్వాడీ కార్యకర్తలు 81 మంది శిక్షణకు హాజరయ్యారు.

# ప్రభుత్వ ఆస్తులను సంరక్షించవలసిన బాధ్యత అధికారులదే

భీమవరం ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



:ప్రభుత్వ భూములు, ఆస్తులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులపై ఉందని సిసిఎల్ ఏ ముఖ్య కమిషనర్ జయలక్ష్మి తెలిపారు. అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో సి సి ఎల్ ఏ ముఖ్య కమిషనర్ జయలక్ష్మి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హాజరయ్యారు. ప్రభుత్వ భూములన్నిటిని పూర్తిస్థాయిలో గుర్తించడానికి రీ సర్వే చేయాలని జయలక్ష్మి ఆదేశించారు. రీ సర్వే చేస్తున్న సిబ్బంది సకాలంలో హాజరయ్యేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అందరికీ గృహాలు కార్యక్రమాన్ని కలెక్టర్లు సమర్థంగా చేపట్టాలని ఆమె సూచించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంపై నమోదయ్యే అర్జీలను పున పరిశీలన చేయాలన్నారు. భూముల రీ సర్వే, తదితర రెవెన్యూ అంశాలపై కలెక్టర్లతో ఆమె చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా సర్వే అధికారు జాషువా, తదితరులు పాల్గొన్నారు.

# వీరంపాలెంలో మహాశివరాత్రి వేడుకలు అట్టహాసంగా ప్రారంభం

తాడేపల్లిగూడెం ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠం వీరంపాలెంలో మహాశివరాత్రి వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం ఉదయం 9 గంటల 23 నిమిషాలకు కలశస్థాపన కార్యక్రమం పీఠ నిర్వాహకులు బ్రహ్మశ్రీ గరిమెళ్ళ వెంకటరమణ శాస్త్రి ఆధ్వర్యంలో 16 మంది వేద పండితులతో కర్రీ రామకృష్ణారెడ్డి దంపతులు చెక్క రమణమూర్తి దంపతులు కలశ స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏకాదశ రుద్రాభిషేకాలు విశేష హెూమాలు కందుల పండుగ నిర్వహించారు రాత్రి 8 గంటలకు జరిగిన నవావరణ పూర్వక భూప్రస్తార శ్రీ చక్రార్చన కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ మల్లికార్జున రావు గారి దంపతులు లక్ష్మణరావు గారి దంపతులు శేష సాయి గారి దంపతులు వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు గారి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ బుధవారం జరిగే మహాశివరాత్రి వేడుకలకు విస్తృతంగా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పీఠం భక్తులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు.

## రాష్ట్రంలో యువతకు పెరిగిన ఉద్యోగ , ఉపాధి అవకాశాలు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ ను గెలిపించండి.

## రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు

కాకినాడ జిల్లా జగ్గంపేట **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన నాటి నుంచి రాజధాని అమరావతి, ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు వంటి అభివృద్ధి పనులు పరుగులు తీస్తున్నాయని రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) తెలిపారు. జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆదేశాలతో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ కు మద్దతుగా ఇంటింటికి వెళ్లి పట్టభద్రులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు రాజశేఖరం కు వెయ్యాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేతనారాలోకేష్,ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





రాష్ట్ర అభివృద్ధి కోసం, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. మంత్రి నారా లోకేష్ కృషి ఫలితంగా 8 నెలల కాలంలో రాష్ట్రానికి నాలుగు లక్షల ఉద్యోగాలు వచ్చాయని తద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయని కొండబాబు వెల్లడించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన ఎమ్మెల్సీ ఓటర్లను కోరారు. అనంతరం నమూనా బ్యాలెట్ పత్రాలను పంపిణీ చేసి ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు.


# మదనపల్లి, తంబళ్లపల్లి నియోజకవర్గాల ప్రజలకు

## మహాశివరాత్రి శుభాకాంక్షలు

## తెలిపిన మల్లయ్య కొండ..

## మాజీ చైర్మన్ కనుగొండ మద్దిరెడ్డి...





మదనపల్లి **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మదనపల్లి, తంబళ్లపల్లి నియోజకవర్గాల ప్రజలకు మల్లయ్యకొండ మాజీ చైర్మన్ కనుగొండ మద్దిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం తంబళ్లపల్లి మల్లయ్యకొండ కింద భక్తులకు అవసరమైన సౌకర్యాలను కల్పించేలా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మద్దిరెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి పండగ హిందువులకు ఎంతో పవిత్రం అని చెప్పారు. పరమశివుని కృప, కటాక్షాలు ప్రతి ఒక్కరికి వుండాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ మహాశివరాత్రి పండగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉండి, నిత్యం మహా శివున్ని పూజించాలని సూచించారు. నిరాడంబరుడు, భోళాశంకరుడు, గరళకంఠుడు అని శివుడికి అనేక పేర్లు ఉన్నాయన్నారు.ఏ పేరుతో పిలిచిన పలికి వరాల ఇచ్చే దేవుడు మహాశివుడు అన్నారు. ప్రజలంతా సంతోషంగా, భక్తిశ్రద్ధలతో శివరాత్రిని జరుపుకోవాలని, భక్తులందరికీ ఆ ఈశ్వర కటాక్షం కలగాలని కోరుకుంటున్నానని మద్దిరెడ్డి పేర్కొన్నారు.

# భక్తులకు భద్రత కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలం..




## సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు..

## ఏనుగుల దాడిలో మృతి చెందిన వారికి..

## రూ 25 లక్షల ఎక్స్ గ్రేషియో చెల్లించాలి..

## సిపిఎం తరఫున డిమాండ్..

మదనపల్లి **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండల పరిధిలోని గుండాలకోనకు వెళ్లే యాత్రికులపై ఏనుగుల మంద దాడి చేయడంతో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటన పట్ల సిపిఎం జిల్లా కమిటీ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మరణించినవారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేసింది. ఈ మేరకు సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఏనుగుల దాడి ఘటనలో అనేకమంది తీవ్రంగా గాయపడ్డారని అన్నారు. చనిపోయినవారి కుటుంబాలకు రూ 25 లక్షలు, గాయపడిన వారికి రూ 10 లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం భక్తులకు రక్షణ కల్పించడంలో విఫలం అయ్యిందని అన్నారు. మహా శివరాత్రి సందర్భంగా గుండాలకోనకు భక్తులు వస్తారని తెలిసి కూడా తగు జాగ్రత్తలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. వేసవి కాలం వస్తున్నందున అటవీ ప్రాంతంలో తాగునీరు లేకపోవడంతో వన్యప్రాణులు అటవీ సమీప గ్రామాలలోకి ప్రవేశిస్తాయని తెలిసి కూడా గుండాలకోన సమీపంలో భద్రత ఏర్పాట్లు చేయకపోవడం దుర్మార్గం అన్నారు. భక్తుల మరణానికి కారకులైన జిల్లా ఫారెస్ట్ అధికారిని సస్పెండ్ చెయ్యాలని డిమాండ్ చేశారు.

# వాళీశ్వరస్వామి ఆలయ పూజారి విషయం పై వివాదం

రామసముద్రం **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



రామసముద్రం మండలం ఆర్ నడింపల్లె పంచాయతీ బలసముద్రం గ్రామ సమీపంలోని వాళీశ్వరస్వామి దేవాలయానికి సంబంధించి ప్రధాన పూజారి నియామక విషయం పై వివాదం నెలకొంది. ఈ ఆలయంలో గత కొన్ని ఏళ్లుగా బలసముద్రం గ్రామానికి చెందిన లోకనాథం ప్రధాన పూజారిగా ఉంటున్నారు.అయితే గత ఏడాది శివరాత్రి పండుగ సందర్భంగా ఆలయ వ్యవహారాలు చూసే గ్రామస్థులకు,పూజారి లోకనాథం కు మధ్య అభిప్రాయం భేదాలు ఏర్పడ్డాయి. ఆలయ పూజారి లోకనాథం దేవదాయ శాఖ అనుమతి లేకుండా ఆలయ భూములను ఆక్రమించి ఇల్లు నిర్మించారని,ఆలయ భూములను సాగు చేసుకొంటూ సంవత్సర కందాయం చెల్లించడం లేదని,శివరాత్రి పండుగ సందర్భంగా భక్తులు చెల్లించే కానుకలకు జమ ఖర్చులు చూపించడం లేదని ఆలయ వ్యవహారాలు చూసే బలసముద్రం గ్రామానికి చెందిన సుమారు పద్దెనిమి కుటుంబాల వారు పూజారిపై ఆరోపణలు చేశారు.ఈ విషయమై ఇరు వర్గాల మధ్య ఘర్షణలు జరిగాయి.ఈ ఘర్షణలో బలసముద్రం గ్రామస్థులపై కేసు నమోదుచేసి ఆలయానికి వెళ్లకుండా పోలీసు ఆంక్షలు విధించారు. ఈ వ్యవహారం లో అప్పటి ఓ వైసిపి ప్రజాప్రతినిది ప్రోద్భలంతో పూజారి లోకనాథం చేతులు కలిపారనే విమర్శలున్నాయి.ఇదిలావుండగా ఈ ఏడాది శివరాత్రి ఉత్సవాలకు బలసముద్రం గ్రామస్థులు,దేవదాయ శాఖ అధికారులు సమక్షంలో ఆలయ కమిటీ వేశారు. ఈ కమిటీ ఆలయ పూజారులుగా లోకనాథం తో పాటు మరి కొందరిని నియమించుకున్నారు. అయితే ఈ కమిటీని వ్యతిరేకిస్తూ పూజారి హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై స్పందించిన హైకోర్టు కమిటీని ఆమోదిస్తూ ఉత్సవాలు ప్రశాంతంగా జరగడానికి పోలీసులు చర్యలు చేపట్టాలని ఆదేశించింది. అయితే ఆలయ కమిటీ పూజారులుగా మరి కొంతమందిని నియమించడాన్ని ఉతిరేకిస్తూ లోకనాథం మరికొంత మంది పూజారులతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్ ,తహసీల్దార్ కు మెమరాండం ఇచ్చి నిరసన తెలియజేశారు.. ఈ నేపథ్యంలో మదనపల్లె డిఎస్పీ దర్బార్ కొండయ్య నాయుడు ఉత్సవాలు ప్రశాంతంగా జరగడానికి ఆలయ కమిటీ సభ్యులు,దేవదాయ శాఖ ఈ ఓ రమణ, సిఐ సత్యనారాయన, ,స్థానిక ఎస్సై,రెవిన్యూ అధికారులతో రోజువారీ పర్యవేక్షణ చేస్తున్నారు.

# ఇర్రిపాకలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్న జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా జగ్గంపేట

జగ్గంపేట మండలంలోని ఇర్రిపాక గ్రామంలో ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న శ్రీభ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి కొలువైన శివ కేశవుల ఆలయం వద్ద, ద్వాదశ జ్యోతిర్లింగాలు ఏర్పాటు చేసిన ప్రాంతంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలకు ముస్తాబయ్యాయి. జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు, ఇ ర్రిపాక శివ కేశవుల ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నెహ్రూ అన్ని ఏర్పాట్లు చేశారు.భక్తుల సౌకర్యార్థం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. భ్రమరాంబిక సమేత మల్లికార్జున ఆలయం అన్ని హంగులు పూర్తి చేసుకుని భక్తుల దర్శనార్థం వేచి ఉంది. ప్రత్యేక ఆకర్షణగా శివ కేశవులు కొలువైన కోటి లింగేశ్వరుడు, ప్రసన్న వెంకటేశ్వర స్వామి వాయు ప్రతిష్ట ద్వారా భక్తులకు దర్శనమిస్తున్నారు. ద్వాదశ జ్యోతిర్లింగాలతో ప్రకృతిలో నిద్రాణమై ఉన్న శివశక్తిని పూజ, భజన, లీల, శ్రవణాదులతో మేల్కొలిపి తాను శివుడై సర్వాన్ని శివ స్వరూపంగా భావించి దర్శించడమే నిజమైన జాగరణ. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఆలయంలో తెల్లవారుజాము నుంచే రుద్రాభిషేకం, బిల్వార్చనలు, అభిషేకం, అఖండ హారతి, సర్వ దర్శనం, సాయంత్రం భ్రమరాంబ మల్లికార్జున కల్యాణోత్సవం, లింగోద్భవ పూజలు కనుల పండువగా నిర్వహించేలా ఆలయ నిర్వహణ ఏర్పాట్లు ఆలయ కమిటీ చేశారు. ద్వాదశ జ్యోతిర్లింగాలు, శివ కేశవుల దర్శనార్థం వచ్చే భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందిస్తారు.

# మహాశివరాత్రి సందర్భంగా

## బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు ఉచితంగా బట్టలు పంపిణీ

కిర్లంపూడి**( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం గోనేడ - పాలెంలోని శ్రీ సంకల్ప సిద్దేశ్వరి దేవి సహిత సిద్దేశ్వర స్వామి వారి ఆలయం మహాశివరాత్రి సందర్భంగా మహిళలకు లక్కీ డ్రా కార్యక్రమాలు నిర్వహించి, డ్రాలో గెలిపొందిన వందమంది మహిళలకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోకవరం బిజెపి మండల అధ్యక్షుడు ఇనకోటి బాపన్న దొర, నాయకులు వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, ఉంగరాల ఆది విష్ణు, నరేష్ గణేష్, తదితరులు పాల్గొన్నారు

# జగ్గంపేటలో వెన్ కాబ్ చికెన్ ఆధ్వర్యంలో ఉచిత కోడి మాంసం అండ్ కోడిగుడ్డు మేళ

కాకినాడ జిల్లా జగ్గంపేట **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**




స్థానిక పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో వెంకటేశ్వర హేచరీస్ వెన్ కాబ్ చికెన్ అందించిన ఉచిత కోడి మాంసం, కోడిగుడ్డు మేళ, లక్ష్మీ బాయిలర్స్ అధినేత కోలా నాగేశ్వరరావు (చికెన్ చౌదరి) గంగా చికెన్ సెంటర్ అధినేత వల్లభోయిన రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం ముఖ్యఅతిథిగా హాజరై ఉడికించిన కోడి మాంసం ఫ్రై, ఉడికించిన కోడిగుడ్లు ఉచిత పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ వారి ఆదేశాల 70ీ%ఎ% డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ వేడిలో చికెన్ మరియు గుడ్లు వండడం వల్ల బర్డ్ ఫ్లూ వైరస్ చనిపోతుందని కావున ప్రజలందరూ ఎక్కువ వేడిలో చికెన్, గుడ్లు ఉడికించుకుని తినాలని అవగాహన కోసమే ఈ ఉచిత చికెన్ అండ్ ఎగ్ మేళా నిర్వహించామని తెలియజేశారు. మేళ ప్రారంభించిన గంటలోనే చికెను గుడ్లు అయిపోయాయి.

# భద్రతా నిర్వహణకు ముందస్తు చర్యలు పై అవగాహన కార్యక్రమం






భీమవరం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

ప్రమాదకర పరిశ్రమలలో భద్రతా నిర్వహణకు తీసుకోవలసిన అన్ని ముందస్తు చర్యలపై యాజమాన్యాలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.మంగళవారం స్థానిక విష్ణు కాలేజీ మిని ఆడిటోరియం నందు ఫ్యాక్టరీల శాఖ ఆధ్వర్యంలో “ప్రమాదకర పరిశ్రమలలో భద్రతా నిర్వహణ” పై ఏర్పాటుచేసిన ఒకరోజు శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొని పరిశ్రమల యాజమాన్యాలకు పలు సూచనలు చేశారు. ఉద్యోగులలో పారిశ్రామిక భద్రత రంగంలో అవగాహన కల్పించడం, భద్రతా సంస్కృతిని అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పారిశ్రామిక భద్రతా శిక్షణ యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పి, రాష్ట్రంలో ఇటీవల జరిగిన పెద్ద ప్రమాదం గురించి వివరించారు. పరిశ్రమల ప్రతినిధులు ప్రామాణిక ఆపరేటింగ్ విధానాన్ని అనుసరించాలని, భద్రతా కమిటీ సమావేశాలను నిర్వహించాలని, ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదం జరగక ముందే అన్ని ముందస్తు చర్యలను తీసుకోవాలన్నారు. ఫ్యాక్టరీల శాఖతో కలిపి ఏర్పాటుచేసిన అధికారుల బృందం ప్రతి పరిశ్రమలను తరచూ తనిఖీలను నిర్వహించి లోటుపాట్లను యాజమాన్యాలకు తెలియజేయాలన్నారు. ప్రమాదం జరిగిన సందర్భంలో వ్యవహరించవలసిన ప్రొసీజర్ ను ఉద్యోగులకు శిక్షణ అందజేయాలన్నారు. జిల్లాలో ఇప్పటికే తనిఖీ బృందం 90% పరిశ్రమలను స్పెషల్ డ్రైవ్ ద్వారా తనిఖీ చేసి ఆదేశాలను ఇవ్వడం జరిగిందన్నారు. ఎత్తయిన ప్రదేశాల్లో పని చేసేవారు కచ్చితంగా సరైన జాగ్రత్తలను తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో పరిశ్రమల ద్వారా ఒక్క యాక్సిడెంట్ కూడా నమోదు కాలేదని, ఇలానే రానున్న రోజుల్లో జిల్లాను ఎప్పటికీ జీరో యాక్సిడెంట్స్ స్థానంలో ఉండేలా యాజమాన్యాలు తగిన శ్రద్ధ వహించాలని తెలిపారు. పరిశ్రమల యాజమాన్యం, సిబ్బంది సేఫ్టీ పద్ధతులను అలవాటు చేసుకోవాలని తెలిపారు. విజయవాడ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె.శ్రీనివాసరావు ప్రమాదాల నివారణకు భద్రతా సంస్కృతిపై నొక్కి చెప్పారు. జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతిరావు, వాన్‌బరీ లిమిటెడ్ డైరెక్టర్ ప్రభాకర్ లు వివిధ భద్రతా చర్యలను తెలియజేశారు.వివిధ పరిశ్రమల భద్రతా అధికారులు తమ తమ పరిశ్రమలలో అనుసరిస్తున్న ఉత్తమ పద్ధతులను ఈ వర్క్ షాప్ లో పంచుకున్నారు. జిల్లాలోని వివిధ ప్రమాదకర పరిశ్రమల నుండి సుమారు 120 మంది ఉద్యోగులు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత కరం ఏజెన్సీ ప్రదర్శించిన వివిధ సిబ్బంది రక్షణ పరికరాలను జిల్లా కలెక్టర్, ఇతర ప్రముఖులు సందర్శించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు.విజయవాడ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె.శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతిరావు, వాన్‌బరీ లిమిటెడ్ డైరెక్టర్ ప్రభాకర్, వెస్ట్ గోదావరి ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టర్ బి.రామకృష్ణ, వాన్‌బరీ లిమిటెడ్ లీడ్ ఆడిటర్ వై.శ్రీను, తణుకు ఆంధ్రా షుగర్స్ లిమిటెడ్ హెడ్ సేఫ్టీ ఎంఎస్వివి రామకృష్ణ , జిల్లాలోని వివిధ పరిశ్రమల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రాయితీలు పొందాలంటే విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలి

## జెడ్. వెంకటేశ్వరరావు



ఉండి: ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

రైతులందరూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు రాయితీలు పొందాలంటే విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరి అని జిల్లా వ్యవసాయ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం ఉండి మండలం ఉప్పులూరు గ్రామంలో రైతు సేవ కేంద్రాన్ని కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి బి సంధ్య ఆధ్వర్యంలో సందర్శించిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులందరికీ ఆధార్ తరహాలో కేంద్ర ప్రభుత్వం 14 అంకెల విశిష్ట సంఖ్యను తీసుకువచ్చిందని దీనివలన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అందించే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ వంటి పథకాలు, రాయితీలు, పెట్టుబడి, పంటల బీమా, పంటల కనీస మద్దతు ధర, పంట రుణాలు, వ్యవసాయ అనుబంధ రంగాల సేవలు పొందేందుకు దోహదం అవుతుందన్నారు. ప్రస్తుతం సొంత పొలాలు ఉన్న రైతులకు విశిష్ట సంఖ్య రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తర్వాత కాలంలో కౌలు రైతులకు కూడా రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ విశిష్ట సంఖ్య రిజిస్ట్రేషన్ ప్రతి రైతు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్, ఆధార్ కు లింక్ అయిన ఫోన్ ను దగ్గర్లోని రైతు సేవ కేంద్రానికి తీసుకుని వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వారు కోరారు. ప్రత్యక్షంగా ఒక రైతుకు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేయించి రైతులకు ఏ విధంగా నమోదు చేయించుకోవాలో తెలిపారు ఈ కార్యక్రమంలో ఆకివీడు వ్యవసాయ సహాయ సంచాలకులు కే ఏ ఎస్ ఎస్ శ్రీనివాసరావు, ఉప్పులూరు రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# కొల్లేరుకు శాశ్వత పరిష్కారం!

చాన్నాళ్లుగా కొల్లేరును పర్యావరణ సమస్య వెన్నాడుతూనే ఉంది.

భూముల ఆక్రమణతోపాటు స్థానికుల జీవనాధారంపై చర్చ సాగుతూనే ఉంది.


కొల్లేరుకు శాశ్వత పరిష్కారం! జిల్లా ప్రజాప్రతినిధులతో సీఎం చంద్రబాబు భేటీ

కొల్లేరు కీలక అంశాలపై చర్చ - జిరాయితీ, సొసైటీ భూముల హద్దుల నిర్ణయంపై వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం

సుప్రీంకోర్టు సూచనలకు లోబడి కొల్లేరు వాసులకు న్యాయం చేసేందుకు చర్యలు

డిప్యూటీ సీఎం పవన్‌తోపాటు ఉన్నతాధికారుల హాజరు

ఏలూరు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



కొల్లేరు సమస్య మరింత ముదరడంతో ఉన్నత న్యాయస్థానం సుప్రీం మరోసారి కీలక ఆదేశాలు జారీ చేసింది. గడువులోపే కొల్లేరు కాంటూరు పరిధి, విస్తీర్ణం నిర్ణయించడం, దీనికి సర్వే విభాగాలను రంగంలోకి దింపడం, తీసుకున్న చర్యలు, సర్వే నివేదికలను వచ్చే నెల మూడో వారంలోపు సమర్పించాలని కూడా సుప్రీం ఆదేశించింది. సుప్రీం నిర్ణయం తమ జీవితాలపై ఎలాంటి ప్రభావం చూపిస్తుందోనన్న ఆందోళన కొల్లేరు ప్రజల్లో నెలకొంది. ఈ నేపథ్యంలోనే మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌తో భేటీ అయ్యారు. కొల్లేరులో నెలకొన్న తాజా స్థితిగతులను సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు ఏకరువు పెడుతూనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

**శాశ్వత పరిష్కారానికి కృషి..**

కొల్లేరు ప్రాంతంలో దీర్ఘకాలికంగా నివసిస్తున్న ప్రజల సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్టు ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ఎంపీ మహేశ్‌తోపాటు మిగిలిన ప్రజాప్రతినిధులు ఈ అంశంపై సమగ్రంగా చర్చించడమే కాకుండా వివిధ అంశాలను సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. జిరాయితీ భూములు 15 వేల ఎకరాలు, సొసైటీ భూములు 7 వేల ఎకరాలు విడగొట్టేం దుకు కేంద్ర ప్రభుత్వం అనుమతించినప్పటికి గత వైసీపీ ప్రభుత్వం సర్వే చేసి హద్దులు నిర్ణయించడంలో నిర్లక్ష్యం చేసింది. దీనితో కొల్లేరు ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం జరిగిందని ఎంపీ పుట్టా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. కొల్లేరు ప్రజల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుంటూ సమస్య పరిష్కా రానికి చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరారు.

**కేంద్రం దృష్టికి తీసుకెళ్తా : డిప్యూటీ సీఎం**

కొల్లేరు సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ భరోసా ఇచ్చినట్టు పేర్కొన్నారు. ఈ భేటీలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కొలుసు పార్థసారథి, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, కామినేని శ్రీనివాస్, బడేటి రాధాకృష్ణ, పత్సమట్ల ధర్మరాజు పాల్గొన్నారు.

**సుప్రీం కోర్టు సూచనలకు లోబడే..**

సుప్రీంకోర్టుకు సూచనలకు లోబడి కొల్లేరు ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని ఎంపీతోపాటు జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. కొల్లేరు ప్రాంతంలో పర్యావరణానికి ఎలాంటి ముప్పు వాటిల్లకుండా, స్థానికులకు ఇబ్బంది తలెత్తకుండా న్యాయం చేయడానికి ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని జిల్లా ప్రజా ప్రతినిధులకు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ భరోసా ఇచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో కొల్లేరు ప్రాంతంలో చేపట్టిన చెరువుల ధ్వంసం ప్రక్రియను తాత్కాలి కంగా నిలిపివేసే దిశగా న్యాయపరంగా ఉన్న అంశాలను పరిశీలిస్తున్నట్టు సీఎం చంద్రబాబు వెల్లడించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అధికారుల నివేదిక ఆధారంగా కొల్లేరు ప్రాంత ప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరంలేదని సీఎం భరోసా ఇచ్చినట్టు తెలిపారు. కొల్లేరు ప్రాంత ప్రజలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందనే విషయాన్ని వారికి తెలియజేయాలని జిల్లాకు చెందిన ప్రతినిధులకు సీఎం సూచించారు.

# భారత్ విజయంపై చిన్నారుల హర్షం



దెందులూరు. ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

ఛాంపియన్స్ పోరులో పాకిస్తాన్ జట్టుపై టీమిండియా జట్టు ఘన విజయం సాధించడం పట్ల మంగళవారం దెందులూరు లో హై స్కూల్ ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు తమ పట్టరాని సంతోషాన్ని చాటుకున్నారు. క్రికెట్ మాంత్రికుడు వారి ఆరాధ్య దైవం లెజెండ్ క్రికెటర్ టీం ఇండియానుగెలిపించిన విరాట్ కోహ్లీ చిత్రపటాలను ప్రదర్శించారు స్వీట్లు పంచారు.

# 14 కోట్లతో బలివే వంతెన నిర్మాణం

## అందరికీ శివుని ఆశీస్సులు ఉండాలి

దెందులూరు. ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



ప్రతి ఒక్కరికి దేవదేవుడు శివుని ఆశీస్సులు ఉండాలని అందరూ సుఖ సంతోషాలు అష్టైశ్వర్యాలు తో జీవించాలని దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొట్టారు అబ్బాయి చౌదరి అన్నారు. మంగళవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో దెందులూరు నియోజకవర్గం లో వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో తాలు ఎమ్మెల్యేగా సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తో మాట్లాడి 14 కోట్ల రూపాయలతో విజయరాయి వద్ద బలివే వంతెన రోడ్డు వద్దకు రెండువైపులా స్నాన ఘట్టాలు నిర్మించడం లక్షలాదిమంది రెండు రాష్ట్రాల భక్తులు ప్రజలు రైతులు విద్యార్థులకు జీవితకాలమంతా లక్షలాదిమంది భక్తులు రైతులు ప్రజలు విద్యార్థుల కోసం 14 కోట్ల రూపాయలు మంజూరు చేసిన అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దెందులూరు నియోజకవర్గం ప్రజలు భక్తుల తరఫున ఎప్పుడు రుణపడి ఉంటాను అన్నారు.దెందులూరు నియోజకవర్గం ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు ప్రతి కుటుంబంలో మహాశుభాలు జరగాలని ఆకాంక్షించారు.

“PUBLIC RULE” Telugu Daily Printed, Published and owned by ADHIKARI JAGADEESWARARAO, D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. Published at D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. and Printed at Chaitanya Vaaradhi Printers, Do.No.2-99, Bharinikam, Paravada, Anakapalli, Visakhapatnam-531 021.